
వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
శుక్రవారం10, ఫిబ్రవరి, 2023 16 పేజీలు



## సీఎంఆర్ లక్ష్యం పూర్తి చేయాలి



జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య 8లో..

## ఎమ్మెల్యే రెడ్యానాయక్
# కాంగ్రెస్ ద్రోహి



2లో..

బిడ్డ మాలోతు కవిత ఆస్తులను కాపాడడం కోసమే పార్టీ మార్పు

మియాపూర్‌లో 5ఎకరాల ప్రభుత్వభూమి ఎంపి కవిత కబ్జా

బూటకపు వాగ్దానాలతో పబ్బం గడుపుతున్న కేసీఆర్ కుటుంబం

హాథ్ సె హాథ్ యాత్రలో పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

మరిపెడ, ప్రభాతవార్త:
డోర్నకల్ నియోజకవర్గంలో రెడ్యానాయక్‌ను సర్పంచ్‌స్థాయి నుండి మండల సమితి అధ్యక్షునిగా, ఎమ్మెల్యే, మంత్రిస్థాయి పదవులను ఇచ్చిన కన్నతల్లిలాంటి కాంగ్రెస్‌పార్టీకి ద్రోహం చెసి అతని బిడ్డ, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యురాలు మాలోతు కవిత హైద్రాబాద్‌లోని మియాపూర్ ప్రాంతంలో 5ఎకరాల ప్రభుత్వ భూమిని బినామి పెర్లతో కబ్జాచెసిన భూమి బిడ్డ కవితకు దక్కడం కోసం బీఆర్ఎస్‌లోకి వెళ్లడం సిగ్గుమాలిన చర్య అని పెర్కొన్నారు. హాథ్ సె హాథ్ యాత్రలో భాగంగా గురువారం మున్సిపాలిటీ కేంద్రంలో జరిగిన సభలో రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రాన్ని తొమ్మిది ఏళ్లుగా అప్పుల కుంపటిగా మార్చిన గణత సీఎం కేసీఆర్‌దే అని, ఇప్పుడు దేశాన్ని ఏలుతాడట అని ఎద్దేవా చెశారు.

## ఐటిడిఏపై ఏసీబీ
# నిఘా నేత్రం?

- అక్రమాల పుట్టగా మారిన విద్యావిభాగం
- అక్రమ డిప్యూటేషన్‌ల పేరుతో వసూళ్ల బాగోతం
- కోరినంత చేతులు తడిపితే కోరుకున్న బడికి పోవచ్చు
- ట్రైకార్ ఋణాల మంజూరిలో కోట్ల నిధులు గోల్‌మాల్



2లో..

తాడ్వాయి, ప్రభాతవార్త :
గిరిజనులను అభివృద్ధి చేసేందుకు నెలకొల్పిన ఐటిడిఏ పేరు మరో సారి ఏసీబీ అధికారులు నిఘా నేత్రం పెట్టినట్లు తెలిసింది. విశ్వసనీయ వర్గాల కథనం ప్రకారం రెండు రోజుల క్రితం ఇద్దరు ఏసీబీ అధికారులు సివిల్ దుస్తుల్లో ఐటిడిఏ కార్యాలయాన్ని సందర్శించి ఆయా విభాగాల్లో పనిచేస్తున్న అధికారుల నిర్వాకంపై కూపీలాగి వెళ్ళినట్లు సమాచారం. గత నెల క్రింద ఇంజనీరింగ్ విభాగంలో భవనాలు, రోడ్లనిర్మాణం పనులు చేసిన బిల్లుల కోసం కాంట్రాక్టర్‌ల వద్ద లక్షల రూపాయలు కక్కుర్తి పడగా ఏసీబీ అధికారులు వల పన్ని పట్టుకున్న విషయం విధితమే.

## కేసీఆర్‌కు కర్రుగాల్చి వాత పెట్టండి..!



2లో..

కేసీఆర్ దొర ఎన్నికలుంటే ఫామ్‌హౌస్ నుంచి బయటకు వస్తాడు..!!

వైఎస్ఆర్ టీపీ అధ్యక్షురాలు వైఎస్.షర్మిళ

స్టేషన్‌ఘన్‌పూర్/ రఘునాథపల్లి, ప్రభాతవార్త : రాష్ట్రంలో తొమ్మిదేళ్లుగా అన్నివర్గాల వారిని మోసం చేస్తున్న మోసగాడు కేసీఆర్ అని వైఎస్ఆర్‌టీపీ అధ్యక్షురాలు వైఎస్.షర్మిళ విమర్శించారు. షర్మిళ చేపట్టిన ప్రజాప్రస్తానం పాదయాత్ర 231వ రోజుకు చేరుకోగా గురువారం మధ్యాహ్నం

ఎంపీ ఎమ్మెల్యేలపై ఘాటైన వ్యాఖ్యలు

రేవంత్ క్షమాణ చెప్పకపోతే పాదయాత్ర మానుకోట దాటదు : మంత్రి

రేవంత్ నీవు ఎంత.. నీబతుకు ఎంత : ఎంపీ కవిత

అభివృద్ధిని చూడలేకనే ఈప్రేలాపనలు : ఎమ్మెల్యే శంకర్ నాయక్

## రేవంత్ రెడ్డివ్యాఖలతో
# హీటెక్కిన మానుకోట, మరిపెడ




ప్రభాతవార్తప్రతినిధి, మహబూబాబాద్ : రేవంత్ రెడ్డి చేపట్టిన హాత్ సే హాత్ జోడో యాత్ర మానుకోటలో హీటెక్కింది. రేవంత్ వ్యాఖ్యలకు బిఆర్ఎస్ మంత్రులు ఎమ్మెల్యేలు ఎంపీ స్థానిక ప్రజాప్రతినిదుల కార్యకర్తలు భగ్గుమన్నారు. చేసిన అరోపణలను వెనక్కి తీసుకోవాలి



2లో..

# కాంగ్రెస్ ద్రోహి ఎమ్మెల్యే రెడ్యానాయక్

(మొదటి పేజీ తరువాయి..)

రాష్ట్రంలో బూటకపు వాగ్దానాలతో పబ్బం గడుపుతున్న కేసీఆర్ కుటుంబాన్ని ప్రజలు ఎలా నమ్ముతారని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనతోనే రాష్ట్ర ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. కేసీఆర్ కుటుంబ పాలనతో విసుగెత్తిన ప్రజలు కాంగ్రెస్ పాలనను కోరుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ కంచుకోట అయిన డోర్నకల్ నియోజకవర్గాన్ని బద్దలు కొట్టడం ఇప్పుడు ఎవరి తరం కాదని, దొంగదొరల పాలనను తరిమికొట్టి రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడుతారని అన్నారు. ఈ ప్రాంతంలో అనేక సమస్యలు ఉన్నాయని అందులో దళితులకు మూడెకరాల భూమి, దళితబంధు అందలేదని, ఇసుకమాఫియా, బెల్లంమాఫియా కొనసాగుతుందని అన్నారు. ఎంపి కవిత, ఎమ్మెల్యే రెడ్యానాయక్‌ల అక్రమాలపై అధికారంలోకి రాగానే సిట్టింగ్ జడ్జితో విచారణ చెపడుతామని



తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాంనాయక్, ఆదివాసీ జాతీయ వైస్‌చైర్మన్ తెజావత్ బెల్లయ్యనాయక్, రషీద్‌భాయ్, జాటోతు రాంచంద్రునాయక్, మాలోతు నెహ్రూనాయక్, లచ్చిరాంనాయక్, రంగన్నగౌడ్, రఘువీరారెడ్డి, కరుణాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఐటిడిఏపై ఏసీబీ నిఘా నేత్రం?

(మొదటి పేజీ తరువాయి..)

ఈ సంఘటన జరిగిన కొద్ది రోజులకే మరో తాజాగా కొందరు అధికారులపై ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఇందులో భాగంగానే విద్యావిభాగం వ్యవస్థ అక్రమాల పుట్టగా మారిందని, ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని తెలిసింది. ఇదిలా ఉండగా ఐటిడిఏ కార్యాలయంలో పరిపాలన విభాగం కూడా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. అంతేకాకుండా చదువుల తల్లికి చలి జ్వరం వచ్చిన చందంగా మారిందంటున్నారు. గిరిజన ఆశ్రమ పాఠశాలల అభివృద్ధిని పట్టించుకునే నాథుడే లేకపోవడంతో విద్యాభివృద్ధి కుంటు పండింది. జ్వరం వచ్చిన చందంగా మారిందంటున్నారు. ఇదిలా ఉండగా ఐటిడిఏ పరిధిలోని 24 మండలాల్లో గిరిజన పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు గడిచిన మూడు నెలలుగా డిప్యూటేషన్‌ల పేరుతో ఇష్టం వచ్చిన బడికి వెళ్తున్నారని, ఈ తతంగం అంతా ఆ నోటా .. ఈ నోటా వెలుగులోకి వచ్చింది. డిప్యూటేషన్ ఇస్తే కోరినంత చేతిలో పెడితే కోరుకున్న బడికి పోవచ్చు అనే విధంగా నడుస్తోంది. ఓ అధికారం నిర్వాకంతో ఆశ్రమ పాఠశాలలో అభివృద్ధి లేకుండా పోతున్నాయి. అంతేకాకుండా సమస్యల వలయంగా మారాయి. ఆశ్రమ పాఠశాలల్లో త్రాగునీటి సమస్య, మరుగుదొడ్ల మరమ్మత్తులు, సోలార్ లేకుండా విద్యార్థులు బోరింగ్ నీళ్ళు స్నానం చేయడం, రంగాపురంపాఠశాలలో లక్షలు విలువ చేసే సోలార్‌లు వదిలి వేశారని,బడి మూత బడి రెండునెలలు కావస్తుంది. ఆ బడిపై పట్టించుకునే నాథుడే కరువయ్యారు. అందులో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు డిప్యూటీ వార్డెన్‌లుగా, సాధారణ ఉపాధ్యాయులుగా, మరో పాఠశాలకు బదిలీపై వెళ్ళారు. ప్రతిభ ఉన్నప్పటికి కొందరు ఉపాధ్యాయులు పోస్టింగ్‌లు రాలేదు. హెడ్మాస్టర్‌లకు సైతం పోస్టింగ్‌లు రాకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. ఆఫీసులో పీవో ఉంటేనే ఉద్యోగులు భయపడుతూ సక్రమంగా పనిచేస్తున్నారు. బయటకు వెళ్ళాలంటే పెద్ద సారు ఏమనుకుంటాడో అనే విధంగా ఉంది. కానీ పీవో లేకుండా బయటకు వెళ్ళడంతో దీర్ఘకాలంగా పనిచేస్తున్న ఉద్యోగులు, ఉన్నతాధికారులు బదిలీ కాక పోవడంతో దేశముదురులుగా మారారని విమర్శలు వస్తున్నాయి. ఐటిడిఏ కార్యాలయాన్ని ప్రక్షాళన చేస్తేనే అభివృద్ధి బాటలు జరుగుతాయని అంటున్నారు. ఇదిలా ఉండగా గిరిజన అభివృద్ధి కోసం ట్రైకార్ రుణాలమంజూరు అయ్యింది. కానీ యూనిట్‌ల కోసం ధరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ఏడాది కాలంగా ఋణాలు ఇవ్వకుండా మభ్యపెడుతున్నారు. కోట్లాది రూపాయలు గోల్‌మాల్ అయ్యాయని విమర్శలు వస్తున్నాయి.

# ఎంపీ ఎమ్మెల్యేలపై ఘాటైన వ్యాఖ్యలు

(మొదటి పేజీ తరువాయి..)


ఆపై క్షమాణలు చెప్పాలని బిఆర్ఎస్ కార్యకర్తలు గురువారం జిల్లాకేంద్రంలో రస్తారోకో చేశారు. మానుకోట అబివృద్ధిని చూడలేక ఏమి మాట్లాడాలో కూడా అర్దం కాక పిచ్చిపిచ్చిమాటలు మాట్లాడిన రేవంత్‌కు మానుకోట రాళ్ల రుచిని చూపిస్తారని హెచ్చరించారు. ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌పై రేవంత్ రెడ్డిచేసిన ఆరోపణలకు నిరసనగా బిఆర్ఎస్ కార్యకర్తలు దర్నా చేశారు. తాను చేస్తున్న అబివృద్ధిని చూడలేకనే తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, నా మానుకోట ప్రజలే తగినరీతిలో బుద్ధిచెబుతారని హెచ్చరించాడు శంకర్‌నాయక్. నేను వద్దు అంటేనే మా వాళ్లు ఆగారు లేందంటే వేరేపరిస్థితి ఉండేది. రేవంత్ గుర్తుపెట్టుకో 2023లో జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్ కూడా రాదు. ప్రగతి భవన్ పేల్చాలన్న రేవంత్ రెడ్డి నక్సలైటా.. రౌడియా.. అని అన్నాడు. మానుకోటలో బుదవారం, మరిపెడలో గురువారం రేవంత్ సభలపై మంత్రులు ఎర్రబెల్లి, సత్యవతితో అరడజన్ మంది ఎమ్మెల్యే తీవ్రస్థాయిలో మండిపడ్డారు, ఎర్రబెల్లికి కెటాయించిన శాఖ పేరును కూడా ఏలాంటి తప్పులు లేకుండా రాయలేని వ్యక్తిఅని అనడం ఇదే సమయంలో ఎమ్మెల్యేలు భూకబ్జాలు ఉసికె దందా బెల్లం, రేషన్ దందాలకు పాల్పడుతున్నారని అనడమేగాక భూములను ఎమ్మెల్యేశంకర్‌నాయక్, ఎంపీ కవిత ఉసికె, బెల్లం రేషన్ దందా రెడ్యా ఇంకా హైదరాబాద్‌లో భూమి దందా చేశారని అందుకే రెడ్యా కన్నతల్లి లాంటి పార్టీకి ద్రోహంచేసి బిఆర్ఎస్‌లోకి పోయ్యిండు. అక్రమ సంపాదన కోసమేనని రేవంత్ ఆరోపించాడు. ఇక దీంతో ఆగ్రహించిన బిఆర్ఎస్ నేతలు రేవంత్‌పై నిప్పులు చెరిగారు. నీవు ఎంత నీ బతుకు ఎంత నోరు అదుపులో పెట్టుకోకుంటే కర్రుకాల్చి.. మూతిమీద వాతపెడుతామని ఎంపీ కవిత ఘాటుగా వ్యాఖ్యానించింది. తాను మానుకోటలో భూకబ్జాలు చేసినట్లుగా నిరూపిస్తే ముక్కునేలకు రాసి రాజకీయాల నుండి తప్పుకుంటా.. నిరూపించకపోతే నీవు అంబేద్కర్ సెంటర్‌లో ముక్కు నేలకు రాస్తావా.. అని సవాల్ విసిరింది. అయితే మరిపెడలో గురువారం జరిగిన సభలో హైదరాబాద్‌లో తండ్రి కూతురు కలిసి ఆక్రమించుకున్నారని మరోఆరోపణ చేశాడు. దీంతో కాంగ్రెస్ బిఆర్ఎస్‌ల మధ్య మాటల యుద్దం తీవ్రస్థాయికి పోయింది. ఒకవైపు కవిత తాను భూకబ్జాలు చెయ్యలేదని నిరూపించాలని సవాల్ చేస్తుంటే హైదరాబాద్ విషయంను తెరపైకి తెచ్చాడు. నోరు ఉందని ఏదిపడితే అది వాగుతే ప్రజలు అసహ్యించు కుంటారని.. దొంగె దొంగ .. అన్నట్టు.. నువ్వు మరి ఎక్కువ చేస్తే ప్రజలే తరిమి కొట్టె ప్రమాదం ఉంది జాగ్రత అని హెచ్చరించిది ఎంపీ కవిత. స్థాయిలేనివాడికి పిసిసి అధ్యక్షపదవి ఇచ్చారని అందుకు రేవంత్ వ్యాఖ్యలే రుజువు చేశాయని మంత్రి సత్యవతి రాథోడ్ వ్యాఖ్యానించారు.

బ్లాక్‌మెయిల్‌కు రేవంత్‌కు పెట్టిందే పేరు. రేవంత్ నక్సలైట్లను సమిర్థిస్తునాన్నడా.. వ్యతిరేకిస్తునాన్నడా.. పాదయాత్ర అంటే రాహుల్‌లా నడవాలి కాని రేవంత్ కొంత దూరం నడిచి కారుఎక్కుతున్నాడు. రేవంత్‌రెడ్డిది అసలు పాదయాత్ర కాదు. నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని రేవంత్ తన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పక పోతే అయన పాదయాత్రను మానుకోట దాటనివ్వమని మంత్రి హెచ్చరించారు. రేవంత్ పాద యాత్ర ప్రారంభమైన నాటి నుండి కాంగ్రెస్ బిఆర్ఎస్‌ల మధ్య మాటల యుద్దం మానుకోట సభతో బాగా హీట్‌కు చేరింది. తీవ్రస్థాయిలో ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుంటున్నారు. రేవంత్‌రెడ్డి ప్రదానంగా ఎర్రబెల్లి, శంకర్‌నాయక్, రెడ్యానాయక్, ఎంపీ కవితలపై తీవ్రఆరోపణలు చెయ్యగా అందుకు కౌంటర్‌గా బిఆర్ఎస్ నేతలు మంత్రులు ఎమ్మెల్యేలు మాత్రం కాంగ్రెస్‌ను కాకుండా రేవంత్‌రెడ్డినే టార్గెట్ చేసి మాట్లాడుతున్నారు. ఈ మాటల యుద్దం ఇదే స్థాయిలో కొనసాగితే ఈ హాత్‌సే హాత్ జోడో యాత్ర సజావుగా ముందుకు సాగేనా.. లేదంటే బ్రేకులు పడేనా.. అనే అనుమానాలు ప్రజలనుండి వ్యక్తమవుతున్నాయి.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

ఐనవోలు,ఫిబ్రవరి09,ప్రభాతవార్త

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడుతాయని వరంగల్ ఈస్ట్‌జోన్ డిసిపి కరుణాకర్ అన్నారు.గురువారం మండల కేంద్రంలో అరూరి గుట్టుమల్లు మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కేసీఆర్ ప్రీమియర్ లీగ్ పేరుతో నిర్వహిస్తున్న వర్ధన్నపేట నియోజకవర్గ స్దాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగాఈస్ట్‌జోన్ డిసిపి కరుణాకర్ పాల్గొని ఏజిఎఫ్ సెక్రటరీ, నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ అరూరి విశాల్‌తో కలిసి టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్బంగాఏర్పాటు చేసిన సమావేశంలో డిసిపి కరుణాకర్ మాట్లాడుతూ క్రీడలు పట్ల యువత ఆసక్తితో ప్రతిభ కనబరిస్తే గొప్ప స్దానానికి చేరుటకు ఉపయోగపడుతుందని సూచించారు.యువత తమ ప్రతిభను మెరుగు పర్చుకోని క్రీడ రంగాల్లో రాణించాలన్నారు. అనంతరం ఏజిఎఫ్ సెక్రటరీ అరూరి విశాల్ మాట్లాడుతూ యువతకు క్రీడల పట్లఆసక్తి పెంచాలనే ఉద్దేశంతో ఏజిఎఫ్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఏజిఎఫ్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అనేక



కార్యక్రమాలనుని ర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. సమావేశంలో జడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు,ఎంపీపీ మార్నేని మధుమతి రవీందర్‌రావు,మామునూర్ ఏసిపి కృపాకర్, జడ్పీ కో-ఆప్షన్‌మెంబర్ ఉస్మాన్‌అలీ, సర్పంచ్ జన్ను కుమారస్వామి, ఎంపీటీసీ కొత్తూరి కల్పన మధుకర్, ఉప సర్పంచ్ అడ్డగుడి సతీష్,ఆలయ మాజీ చైర్మన్ మునిగాల సమ్మయ్య, మండల పార్టీ అధ్యక్షులు పోలేపల్లి శంకర్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి బుర్ర రాజశేఖర్, నాయకులు కొమురయ్య, సురేష్, నరేష్, అరుణ్ కుమార్, రాజు, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లి తలనరికిన తనయుడు..

## జనగామ జిల్లాలో దారుణం

## పోలీసుల ఎదుట లొంగిపోయిన నిందితుడు

## భూ పంచాయతీ కారణమంటున్న గ్రామస్తులు

**జనగామ, ఫిబ్రవరి9 ప్రభాతవార్త :**

జనగామ మండలంలోని మరిగడి గ్రామంలో ఓ వ్యక్తి ఆస్తి విషయంలో కన్నతల్లిని కత్తితో తలనరికిన సంఘటన గురువారం ఉదయం జనగామ జిల్లాలో చోటుచేసుకుంది. సంఘటనకు సంబంధించిన పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. మరిగడి గ్రామానికిచెందిన కురాకుల మణెమ్మ(55)కు కొడుకు కన్నప్ప, కుమార్తెలావణ్య ఉన్నారు. భర్తరాజయ్య పదేళ్ల క్రితం చనిపోయాడు. వీరికి పది ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. మణెమ్మ కుమార్తె లావణ్య ఇటీవల భద్రాచలానికి చెందిన ఓర్సు సాయిని ప్రేమ వివాహం చేసుకుంది. ఉన్న భూమిలో నాలుగు ఎకరాలు కొడుకుకు తెలువకుండా కుమార్తెకు మణెమ్మ రిజిస్ట్రేషన్ చేసింది. దీంతో ఇంట్లో గొడవలు జరుగుతున్నాయి. వారం రోజుల క్రితం సైతం గొడవ జరిగిందని, ఈ గొడవలోమణెమ్మ తలకు గాయమై ఆస్పత్రికి వెళ్లి చికిత్స చేయించుకుని బుధవారం రాత్రి ఇంటికి చేరుకుంది. మిగిలిన ఆరు ఎకరాల భూమిని కుమారెడికి తెలియకుండా మణెమ్మ తన పేరున రిజిస్ట్రేషన్ చేసుకునే క్రమంలో ఈవిషయం కన్నప్పకు తెలిసింది. ఆస్పత్రి నుంచి ఇంటికి వచినచన తల్లి కొడుకుల మధ్య గురవారం ఉదయం మళ్లీ గొడవ జరిగింది. ఈక్రమంలో క్షణికావేషంలో ఈ హత్యకు దారితీసిందని తెలిపారు. హత్యచేసిన అనంతరం నిందితుడు జనగామ పోలీస్‌స్టేషన్లఓ లొంగిపోయాడు. ఇదిలి ఉండగా ఘటన స్థలానికి జనగామ ఏసీపీ దేవేందర్‌రెడ్డి, సీఐ ఎలబోయిన శ్రీనివాసయాదవ్ చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# కేసీఆర్‌కు కర్రుగాల్చి వాత పెట్టండి..!

(మొదటి పేజీ తరువాయి..)

3.30గంటలకు స్టేషన్‌ఘన్‌పూర్‌లో నైట్ క్యాంప్ నుంచి పాదయాత్ర ప్రారంభించింది. మండలపరిధిలోని చాగల్, శివారెడ్డిపల్లి, రాఘవాపూర్ గ్రామాల మీదుగా పాదయాత్ర కొనసాగించారు. అడుగడుగునా వైఎస్.షర్మిళకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ బంగారు పళ్లెంలో రాష్ట్రాన్ని అప్పగిస్తే తొమ్మిదేళ్లలో 4.80లక్షల కోట్ల అప్పులు కుప్పచేసి పెట్టారని ఆరోపించారు. కేసీఆర్ దొర ఎన్నికలు ఉంటేనే బయటకు వస్తాడని లేకుంటే ఫామ్ హౌస్‌కే పరిమితం అవుతారని అన్నారు. రైతుల రుణమాఫీ చేయకపోవడంతో బ్యాంకుల వద్ద 16లక్షల మంది రైతులు డిఫాల్టర్లుగా మారారని పేర్కొన్నారు. ఉద్యోగాలు అని చెప్పి 65వేల ఉద్యోగాలు కూడా నింపలేక పోయారని దీంతో రాష్ట్రంలో 8వేల మంది రైతులతోపాటు వందలాదిగా నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. బంగారు తెలంగాణ అని చెప్పి అప్పుల తెలంగాణ ఆత్మహత్యల తెలంగాణగా మారిందని అన్నారు. ఈ ఏడాది రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతాయి కేసీఆర్ మళ్లీ పిట్టకథలు చెప్పడానికి వస్తాడని వచ్చిన కేసీఆర్‌కు ప్రజలు కర్రుగాల్చి వాతపెట్టాలన్నారు. ఈసారి వైఎస్సార్ తెలంగాణపార్టీకి అవకాశం ఇస్తే అధికారంలోకి వచ్చిన వెంటనే మొదటి సంతకం భారీగా ఉద్యోగాల కల్పన మీదే ఉంటుందన్నారు. ఇల్లులేని ప్రతీ పేదకుటుంబానికి మహిళ పేరు మీద పక్కా ఇళ్లు కట్టించి ఇస్తామని హామీ ఇచ్చారు. ఇంట్లో ఎంతమంది వృద్దులు ఉంటే అందరికి రూ.3వేలు తక్కువ కాకుండా పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చారు. ఆరోగ్యశ్రీతోపాటు ఫీజు రియంబర్స్‌మెంట్ పథకానికి పూర్వ వైభవం తీసుకవస్తామని అన్నారు. వైఎస్ఆర్ అమలుచేసిన అన్ని పథకాలను తప్పక అమలు చేసి చూపిస్తామని ఆమె తెలియచేశారు.

**– రఘునాథపల్లిలో..:**

వైఎస్ఆర్‌టీపీ అధ్యక్షురాలు షర్మిళ చేపట్టిన ప్రజాప్రస్తానం పాదయాత్ర రఘునాథపల్లి మండలంలోని కోమల్లకు చేరుకుంది. ఈసందర్భంగా మండలపార్టీ అధ్యక్షుడు ముసపట్ల నరేష్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ తెలంగాణ అధ్యక్షురాలు షర్మిళకు ఘనస్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో వైఎస్ఆర్ టీపీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా అధ్యక్షుడు సమ్మయ్య, ఉపాధ్యక్షుడు బక్క జంపయ్య, నియోజకవర్గ ఇన్‌చార్జి సంఘాల యూర్మియ, పెద్దఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.



# పార్టీకి వెన్నుపోటుదారులు మీరు

**రాములునాయక్ లేకపోతే**

**ఆధార్‌కార్డును మార్చుకునేవాళ్ళు**

**చిత్తశుద్ధి ఉంటే**

**రాజీనామా చేయండి**



**వైరా, ఫిబ్రవరి09,ప్రభాతవార్త:**
వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు బిఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, జిల్లా దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జున్‌రావు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆనాడు బిఆర్‌ఎస్ పార్టీలో ఉండి ఇండిపెండెంట్ అభ్యర్థిని ఎమ్మెల్యేగా గెలిపించడానికి కష్టపడ్డామని ప్రకటన చేసే మీరే నిజమైన వెన్నుపోటుదారులు, ఎమ్మెల్యే రాములునాయక్ లేకపోనతే మీ ఆధార్‌కార్డు ఎక్కడుండేవి? బిఆర్‌ఎస్ పార్టీ నాయకులను విమర్శించడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. ఎమ్మెల్యే రాములునాయక్ 2014 నుంచి ప్రజలల్లోనే ఉంటూ ప్రజల కష్టసుఖాల్లో పాల్పంచుకుంటూ ప్రజల అభిమానం పొందారని అన్నారు. మీకు రాజకీయ బిక్ష పెట్టిన ప్రజలు, పార్టీ కార్యకర్తలు రాబోయే రోజుల్లో మీకు వెన్నులో వణుకు పుట్టించే రోజులు దగ్గరలోనే ఉన్నాయని గుర్తుపెట్టుకోండని హెచ్చరించారు. మేము నాయకులు కాంట్రాక్ట్‌లు చేసి అప్పన్నంగా వచ్చిన సొమ్ముతో రాజకీయాలు చేయడం లేదని, కోట్ల రూపాయలు అడ్డదారుల్లో సంపాదించలేదని, ధనమదంతో జనాలను కొందామని చూస్తే మీకు బుద్ది చెలా చెప్పాలో ప్రజలకు తెలుసు అని ఘాటుగా విమర్శలు చేశారు. నాలుగుసార్లు పార్టీలు మారిన మీరు చొక్కాలు మార్చినంత ఈజీగా పార్టీలు మార్చి ఇప్పటికే ఏ పార్టీలో ఉన్నారో చెప్పే దమ్ములేని నాయకులు మీరు అని యద్దేవ చేశారు. ఎమ్మెల్యే, జిల్లా పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ ఆనాడు యుఎస్‌ఏలో ఉన్న ఈనాడు ఇక్కడ ఉన్న ఎప్పుడు కూడా పార్టీ నిర్ణయానికి కట్టుబడి కెసిఆర్‌కి నాయకత్వాన్ని బలపరుస్తూ నిబద్దత పనిచేసిన నాయకుడని, క్రమశిక్షణను గుర్తించి పదవులను ఇచ్చారని ఇది గుర్తుపెట్టుకొని మాట్లాడాలని హెచ్చరించారు. ఈ నెల15వ తారీఖున జరుగు ఆత్మీయ సమ్మేళనానికి బిఆర్‌ఎస్ పార్టీకి ఎటువంటి సంబంధం లేదని చెప్పారు. ఈ సమావేశంలో వైరా మార్కెట్ చైర్మన్ బిడికె.రత్నం, వైరా మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, ఎంపిపి వేల్పుల పావని, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు షేక్ లాల్‌మహ్మద్, కౌన్సిలర్ విశ్వేశ్వరరావు, జిల్లా నాయకులు పసుపులేటి మోహన్‌రావు, డాక్టర్ కాపా మురళీకృష్ణ, మచ్చా బుజ్జి, మండల ప్రధాన కార్యదర్శి అమరనేని మాధవరావు, మిషన్ భగీరథ రాష్ట్ర అధ్యక్షులు మద్దెల రవి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు సాదం రామారావు, ఎంపిటిసి వెంకటరామిరెడినడ, కౌన్సిలర్ డాక్టర్ కోటయ్య,మండల బిసి సెల్ అధ్యక్షులు వాకదాని వెంకటేశ్వరరావు, మైనారిటీ అధ్యక్షులు షేక్ సైదా, పట్టణ సోషల్ మీడియా కన్వీనర్ మోటపోతుల సురేష్, మండల కార్మిక విభాగం గంగదేవు నరేష్, రూరల్ సోషల్ మీడియా కన్వీనర్ సింగారపు నరేష్, పట్టణ నాయకులు సూర్యదేవర శ్రీధర్, ఏదునూరి శ్రీను, కర్నాటి హనుమంతరావు, మరికంటి శివ, తాటిపల్లి సుధీర్, కౌన్సిలర్లు చల్లగుండ్ల నాగేశ్వరరావు, ఇమ్మడి రామారావు, వేల్పుల మురళి, మేరుగు రత్నరాజు, సర్పంచ్‌లు భద్రయ్య, పట్టణ నాయకులు లగడపాటి ప్రభాకర్, కన్నెగంటి హుస్సేన్, గుగులోతు రవి, మండల నాయకులు కొప్పుల వెంకటేశ్వర్లు, కస్తాల సత్యనారాయణ, తాటిపూడి ఉప సర్పంచ్ సత్యానంద్, దాసరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## మంత్రి కెటిఆర్‌ను కలిసిన మాజీ మంత్రి బానోతు మదన్‌లాల్

**వైరా, ఫిబ్రవరి09,ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర ఐటి పురపాలక శాఖామంత్రి కల్వకుంట్ల తారక రామారావును వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు బిఆర్‌ఎస్ పార్టీ అభివృద్ధితో పాటు పలు విషయాలు చర్చించారు.

## వైరాలో జర్నలిస్టుల రిలే నిరహార దీక్షలు



**వైరా, ఫిబ్రవరి09,ప్రభాతవార్త:**
వైరా మండల కేంద్రంలో జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు గురువారం రిలే నిరహార దీక్షలు చేపట్టారు. ముందుగా భారీ ర్యాలీ నిర్వహించారు. జర్నలిస్టుల దీక్ష శిబిరాన్ని వైరా మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చెరుకూరు చలపతిరావు, నాయకులు కంకణాల అర్జున్‌రావు, మాజీ శాసనసభ్యురాలు చందావ్రతి శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇళ్ళ స్థలాల కేటాయింపులో ప్రభుత్వం నిర్లక్షనయంగా వ్యవహరిస్తుందని వారు అన్నారు. ఇళ్ళ స్థలాలు సాధించేంత వరకు రిలే నిరహార దీక్షలు కొనసాగుతాయని కలిసికట్టుగా జర్నలిస్టులు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యేకి నాలుగుసార్లు వినతిపత్రం అందించిన నేటి వరకు తమ ఇళ్ళ స్థలాలు కేటాయించలేదని జర్నలిస్టులు తెలిపారు. ఈ శిబిరంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు సూతకాని ప్రేమ్‌చంద్, భూక్యా శ్రీను, నందిగామ మనోహర్, నవీన్, సాయి, రఫి, చెర్రి, కృష్ణ, రవి, అతావుల్లా, వినోద్, రవి, ఆది ప్రేమ్, వల్లెపు రాము, కొత్తా వెంకటేశ్వరరావు, పులి కృష్ణార్జున్‌రావు, ఏపూరి రాజారావు, ఏదునూతల బుచ్చిరామారావు తదితరులు పాల్గొన్నారు.

# విలేకరులకు వెంటనే ఇళ్ళ స్థలాలు కేటాయించాలి




**వైరా, ఫిబ్రవరి09,ప్రభాతవార్త:**
వైరా నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో విలేకరుల వృత్తి నిర్వహిస్తున్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఇళ్ళ స్థలాలను కేటాయించాలని టిపిసిసి సభ్యులు దారావత్ రామ్మూర్తి నాయక్, టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు డిమాండ్ చేశారు. వైరాలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదురుగా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు నిర్వహిస్తున్న రిలే నిరహార దీక్షను సందర్శించి వారు మీడియా మిత్రులకు సంఫీుభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ నాయకులు కట్ల సంతోష్, కట్ల శ్రీకాంత్, ఆకుల అప్పారావు, బండ్ల కృష్ణ తదితరులు సంఫీుభావం తెలియజేశారు.

# పదవులు వదలి పార్టీ వీడండి

**-ఎంఎల్‌ఏ, ఎంఎల్‌సిలను**

**విమర్శించే స్తాయి కాదు**

**-రిజర్వేషన్ లేని నియోజకవర్గాల్లో**

**అభ్యర్దులను ప్రకటించండి**



**కారేపల్లి, ప్రభాతవార్త, పిబ్రవరి 9**
బిఆర్‌ఎస్ పార్టీ ద్వారా ఎంఎల్ఏ సహకారంతో వచ్చిన పదవులను వదిలేసి పార్టీని వీడిపోవాలని మండల బిఆర్‌ఎస్ పారీ ట అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర్ అన్నారు. మండల పార్టీ కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గిరిజన నియోజకవర్గాల్లో నేతల మధ్య చిచ్చు పెట్టి అమాయక గిరిజనులకు డబ్బు ఆశ చూపి మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాజకీయ జీవితం గడుపుతున్నారని ఆరోపించారు. రిజర్వేషన్ లేని నియోజకవర్గాల్లో తమ అభ్యర్దులను ప్రకటించకపోవడంతో వారి రాజకీయం అందరికీ తెలుస్తుందని ఎద్దేవా చేసారు. జనరల్ నియోజకవర్గాల్లో ప్రజలు చైతన్యవంతంగా ఉండటం వల్ల వారి ఆటలు కొనసాగవని తెలిపారు. వైరా నియోజకవర్గంలో ఇండిపెండెంట్‌గా పోటీచేసిన ఎంఎల్ఏ రాములునాయక్ స్వశక్తిపైనే ఇండిపెండెంట్‌గా గెలుపొందాడని అన్నారు. ఎంఎల్ఏ రాములునాయక్, ఖమ్మం బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూధన్‌ను విమర్శించే స్థాయి పొంగులేటి వర్గీయులు బొర్రా రాజశేఖర్‌కు లేదని అన్నారు. బిఆర్‌ఎస్ పార్టీపై గెలిచిన అభ్యర్దులు వేరేదానికి వెళ్లాలనుకుంటే రాజీనామా చేసి పోవాలన్నారు. ఎంఎల్ఏ చొరవతోనే నేడు పొంగులేటీ వరీ గయులుగా చెప్పుకుంటున్నవారు పదువులు అనుబవించారని తెలిపారు. ప్రలోభాలకు లొంగిపోకుండా కార్యకర్తలు పార్టీకి కట్టుబడి ఉండాలన్నారు. కొందరు డబ్బుకు ఆశ పడి కన్నతల్లి వంటి బిఆర్‌ఎస్ పార్టీని మోసం చేయడం సిగ్గుచేటన్నారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేస్తున్న చేష్టలు చూస్తుంటే కె ఎ పాల్ గుర్తుకు వస్తున్నారని వ్యంగ్యంగా మాట్లాడారు. వైరా నియోజకవర్గంలో ప్రస్తుత ఎంఎల్ఏ మరోసారి భారీ మెజార్టితో గెలుస్తారని ఆశాభావం వ్యక్తం చేసారు. తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ నాయకత్వంలో అనేక సంక్షేమ పథకాలను అమలుచేస్తూ దేశానికే మార్గదర్శకంగా మారిందన్నారు. ఎంఎల్ఏది స్వచ్ఛమైన మనసు అని ఎవరికీ ఎప్పుడూ చిన్న హానీ కూడా తలపెట్టలేదని, భద్రాచలంలో రాములు వారు ఎలా వెలిసారో వైరా నియోజవర్గంలో ఎంఎల్ఏ అంత స్వచ్ఛమైన మనసుతో పరిపాలన అందిస్తున్నారని అన్నారు. పొంగులేటి వర్గీయులు చేస్తున్న అవాకులు చెవాకులకు ప్రజలు సరైన సమయంలో తగిన గుణపాఠం చెప్తారన్నారు. ఉభయ ఖమ్మం జిల్లాలో బిఆర్‌ఎస్‌పార్టీ తిరుగులేని స్తానాలను గెలుచుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రదాన కార్యదర్శి ఇస్లావత్ బన్సీలాల్, నాయకులు ముత్యాల సత్యనారాయణ, రావూరి శ్రీనివాసరావు, అజ్మీర వీరన్న, దుగ్గినేని శ్రీనివాసరావు, తోటకూరి రాంబాబు, బిసి సంఘ అధ్యక్షులు పిల్లి వెంకటేశ్వర్లు, యువజన నాయకులు రఘు, జాలా సాంబ, సక్రు నాయక్, పాషా, అడపా పుల్లారావు, పప్పుల నిర్మల, బత్తుల శ్రీనివాసరావు, శివరాత్రి అచ్చయ్య, షంషుద్దీన్, బానోతు కుమార్, ఆంగోతు మత్రు, వాంకుడోతు నరేష్‌నాయక్ పాల్గొన్నారు.

## ఓసి ప్రభావిత గ్రామాలకు నిదులు కేటాయించాలి

**కారేపల్లి, ప్రభాతవార్త, పిబ్రవరి 9**



సింగరేణి కాలరీస్ కంపెనీ నిర్వహిస్తున్న ఓపెన కాస్టు ప్రభావంతో ఇబ్బందులు పడుతున్న గిరిజన పంచాయతీలకు నిదులు కేటాయించాలని కోరుతూ గురువారం కొత్తగూడెం జిఎం ఆఫీసుల మండల బిఆర్‌ఎస్ నాయకులు సింగరేణి సంస్థ డైరక్టర్ ఎం బలరాంనాయక్‌కు వినతిపత్రం అందజేసారు. సింగరేణి సంస్థ ద్వారా ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని కోరినట్లు నేతలు తెలిపారు. ఆయన సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పెద్దబోయిన ఉమాశంకర్, చీమలపాడు సర్పంచ్ మాలోతు కిషోర్, తొడిదలగూడెం సర్పంచ్ బానోతు కుమార్, అజ్మీర వీరన్న, మర్సకట్ల రోశయ్య, వాంకుడోతు నరేష్, హారు నాయక్, నాగేంద్ర నాయక్ పాల్గొన్నారు.




## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన నాగుర్ల

పరకాల, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త



పరకాల మున్సిపాలిటీ విలీన గ్రామాలైన సీతారంపురం, రాజీపేట గ్రామంలోని కనుకుంట్ల సురేష్ కుమారుడు కనుకుంట్ల ప్రసన్నకుమార్, రాజీపేటకు చెందిన చిలువేరు రవీందర్ ఇటీవల మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమీషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు ఓదార్చి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నాగుర్ల యువసేన నాయకులు బాదరగాని రాకేష్, మటికే శ్రీనివాస్, లెంకల శ్రీనివాస్‌రెడ్డి, లాండె రాజు, దుంపేటి నాగరాజు, పిఎసిఎస్ చైర్మన్ నల్లెల లింగమూర్తి పాల్గొన్నారు.

**ఉద్యమకారుడిని పరామర్శించిన నాగుర్ల**

పరకాల మున్సిపల్ పరిధిలోని సీతారాంపురం గ్రామంలో ఉద్యమకారుడు బైరి రమేష్ ఇటీవల కాలంలో అనారోగ్యంతో బాధపడుతుండగా విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమీషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు తమ ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఏదైనా అవసరం ఉన్న నాయకు ఫోన్ చేస్తే స్పందిస్తానని అన్నారు. అటువంటి సహాయ సహకారాలు కావాలన్నా నీకు అండగా నేనున్నానని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో నాగుర్ల యువసేన నాయకులు బాధరా గాని రాకేష్, మటికే శ్రీనివాస్, లెంకల శ్రీనివాస్‌రెడ్డి, లాండె రాజు, పిఏసిఎస్ చైర్మన్ నల్లెల లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు నిరుపేదలకు వరం

**-ఎంపిపి జినుగు అనిమిరెడ్డి**

రాయపర్తి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు నిరుపేదలకు వరం అని ఎంపిపి జినుగు అనిమిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పేరికెడు గ్రామంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంధత్వాన్ని నివారించేందుకు ముఖ్యమంత్రి కేసిఆర్ కంటివెలుగు పథకాన్ని ప్రవేశపెట్టారని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వాళ్లందరికీ కళ్ల అద్దాలు, మందులు పంపిణీ చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి రంగుకుమార్‌గౌడ్, సర్పంచ్ చిన్నాల తారాశ్రీ రాజాబాబు, ఎంపిటిసి బండి అనూష రాజబాబు, ముఖ్య నాయకులు ఆకుల సమ్మయ్య, వెంకటచారి, ఎండి అంజద్, గారే కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## శక్తి కేంద్రాల్లో సమావేశాలు నిర్వహించాలి

పర్వతగిరి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

శక్తి కేంద్ర అధ్యక్షులు నిర్ణయించిన తేదీలలో 200 మంది తగ్గకుండా ప్రతి శక్తి కేంద్రంలో సమావేశం నిర్వహించాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్ అన్నారు. గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కార్నర్ మీటింగ్ అధ్యక్షుడు కుడికాల శ్రీధర్, మండల ఇంచార్జి బన్న ప్రభాకర్, మండల శక్తి కేంద్ర అధ్యక్షులు పాల్గొన్నారు.

## గొల్ల, కురుమల గురించి ఆలోచించిన ఏకైక నాయకుడు సీఎం కేసిఆర్

**అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**

పరకాల, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త



రాష్ట్రంలో గొల్ల కురుమల క్షేమం గురించి ఆలోచించిన ఏకైక నాయకుడు సీఎం కేసిఆర్ అని దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో గొర్రె పిల్లల పంపిణీ పథకం అమలవుతున్నదని పరకాల శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి అన్నారు. గురువారం అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో గొర్రెల యూనిట్ అంశంపై మాట్లాడారు. ఎలమందలు ముఖాల్లో చిరునవ్వులు విరజిమ్ముతున్నాయని తెలంగాణ ప్రభుత్వం మొదటి విడుతలో పంపిణీ చేసిన గొర్రెల ఉత్పత్తి పెరిగి ఆర్థికంగా బలోపేతం అవుతుండటంలో లబ్ధిదారుల కుటుంబాల్లో వెలుగులు నిండుతున్నాయన్నారు. గ్రామాల్లో వెళ్లితే రహదారి గుండా వెళ్లే గొర్రెల మందలను దాటాలంటే కనీసం 20 నిమిషాలు సమయం పడుతుందన్నారు. గొర్రె కాపరులను పలకరిస్తే గతంలో తమ కుల వృత్తులను ఎవ్వరు పట్టించుకునే వారు లేరని, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత సీఎం కేసిఆర్ కృషితో తమ జీవితాల్లో వెలుగులు నిండాయన్నారు. అదేవిధంగా రెండో విడతలో ఉన్న లబ్దిదారులకు కూడా త్వరగా గొర్రె పిల్లలను అందచేయాలని అసెంబ్లీ సభాముఖంగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ని ఎమ్మెల్యే కోరారు. కులవృత్తులకు చేయూతను అందించి గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలన్నదే సీఎం కేసిఆర్ లక్ష్యమని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి ప్రభుత్వాలు, పాలకులు ఎవ్వరూ గొల్ల, కురుమల అభివృద్ధి గురించి పట్టించుకోలేరన్నారు.

## పరకాలలో సబ్ కోర్టు ఏర్పాటు చేయాలి

**న్యాయవాదులు రిలే దీక్షకు బిజెపి మద్దతు**

పరకాల, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త



పరకాలలో సబ్‌కోర్టు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ కోర్టు వద్ద న్యాయవాదులు రిలే నిరాహార దీక్షలు చేపట్టిన రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మాజీ శాసన సభ్యులు మొలుగూరి బిక్షపతి సందర్శించి వారి దీక్షకు సంఘీభావం తెలిపారు. చాడ వెంకటరెడ్డితో పాటు, వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు, న్యాయవాదుల, దీక్షకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మొలుగూరి బిక్షపతి మాట్లాడుతూ పరకాల ప్రాంతంలో ఎస్సీ, ఎస్టీ, బడుగు బలహీన వర్గాలు అధికంగా ఉన్నారని ఈ ప్రాంతంలో ప్రజల సౌకర్యార్థం సబ్ కోర్టు ఏర్పాటు చేయాలని కోరారు. న్యాయవాదులు తమ కోసం కాకుండా ప్రజల కోసం రిలే నిరాహార దీక్ష చేస్తుండడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పరకాల బార్ అసోసియేషన్ న్యాయవాదులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. తెలంగాణ రాష్ట్రంలో 33 జిల్లాలలో రెవిన్యూ డివిజన్ కేంద్రాలలో ఉన్న కోర్టులను సబ్‌కోర్టులుగా ఏర్పాటు చేసి పరకాలకు మాత్రం తీవ్ర అన్యాయం చేస్తున్నారన్నారు. పరకాల రెవిన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేసి సబ్ కోర్టు ఏర్పాటు చేయడంలో స్థానిక ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి విఫలమయ్యారని అన్నారు. ఇప్పటికైనా ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని పరకాలలో సబ్ కోర్టును ఏర్పాటు చేయాలని లేనిపక్షంలో పరకాలలో బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేరుగు శ్రీనివాస్, రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు దుస్సా జనార్దన్, న్యాయవాదులు, పున్నంరాజిరెడ్డి, విజపాల్, రెడ్డి, రాజమౌళి, వెంకటరమణ, శ్రీనివాస్, స్వామి, నరేష్‌రెడ్డి, మహేందర్, పెండల భద్రయ్య, శంకర్, శ్రవణ్‌కుమార్, పరమేశ్వర్, రాహుల్, విక్రమ్, బిజెపి నాయకులు కాచం గురుప్రసాద్, ఆర్పి జయంత్‌లాల్, దేవునూరి మేఘనాథ్, బెజ్జంకి పూర్ణచారి, పరకాల ఇంచార్జి మేకల రాజవీరు, దుబాసి వెంకటస్వామి, గాజుల నిరంజన్, సంఘ పురుషోత్తం బలబద్ర రాజు, మంద టునిట్, బండారి కృష్ణ చెరెపల్లి సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ సిబ్బంది పాదయాత్రను జయప్రదం చేయండి

పర్వతగిరి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త



తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధ పర్వతగిరి మండల అధ్యక్షులు నకిరకంటి రామచందర్ అధ్యక్షతన పాదయాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య పాల్గొని మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులకు 51వ జీవో వచ్చిన తర్వాత మల్టీపర్పస్ వర్కర్ విధానం పేరుతో కట్టు బానిసలుగా ఉదయం నుంచి సాయంత్రం వరకు పని గంటల నిమిత్తం లేకుండా నిర్విరామంగా పనిచేయించుకుంటూ ఉద్యోగ భద్రత లేకుండా కనీస వేతనాలు నోచుకోకుండా ఇబ్బంది పెడుతున్నారని ఇచ్చే వేతనాలు కూడా నాలుగు నెలల నుండి ఆరు నెలల వరకు బకాయి పద్దాయని బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని రాష్ట్రంలో అన్ని తరగతుల ఉద్యోగులకు వేనాలు పెంచి గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులకు వేతనాలు పెంచుకోవడం దారుణమని పంచాయతీ ఉద్యోగ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఈ నెల 12 నుండి 28 వరకు పాలకుర్తి నుంచి పట్నం వరకు పాదయాత్ర నిర్వహిస్తున్నామని ఈ పాదయాత్రలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కనీస వేతనం 26వేలు అమలు చేయాలని 51వ జీవో సవరణ చేయాలని మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు మున్సిపల్ కార్మికుల వారికి ఇచ్చే విధంగా వేతనాలు చెల్లించాలని, కారోబార్ బిల్‌కలెక్టర్లకు ప్రత్యేక స్టేటస్ ఇవ్వాలని, 2/94 యాక్టును రద్దు చేయాలని పంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని, పీఎస్, ఈఎస్ఐ బీమా సౌకర్యాలు అమలు చేయాలని, పంచాయతీ కార్మికులందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు, ఇళ్ల స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల 50వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయాలని దళితబంధు పథకాన్ని అమలు చేయాలని కోరుతూ జరిగే పాదయాత్ర ఈ నెల 12న పాలకుర్తిలో ప్రారంభమయ్యే సభలో ఉమ్మడి వరంగల్ జిల్లా పంచాయతీ కార్మికులందరు హాజరై విజయవంతం చేయాలని కోరారు. మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దొమ్మటి వెంకన్న, ప్రధాన కార్యదర్శి వెంకన్న, జిల్లా కమిటీ సభ్యులు చెలకలపల్లి వీరస్వామి, మండల ఉపాధ్యక్షులు సత్యం, కమిటీ సభ్యులు పసునూరి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు సాంఘీక శాస్త్ర పరీక్షపై అవగాహన

పర్వతగిరి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త



స్థానిక సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల పర్వతగిరి విద్యార్థులకు సాంఘీక శాస్త్ర పరీక్షలో ఉత్తమగ్రేడ్ సాధించుటకు మారినటువంటి మోడల్ పేపర్‌పై పూర్తి అవగాహన కీలక అంశాలపై వివరణ అందించారు. గాను శంభునిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయుడు, రాష్ట్ర రిసోర్స్ పర్సన్ అడెపు రవీందర్ డీఈవో వాసంతి అనుమతితో ఒక రోజు ఎక్స్టెన్షన్ క్లాస్ నిర్వహించడం జరిగింది. ఉదయం 9.30 నుండి సాయంత్రం వరకు 8 పిరియడ్స్‌లో 21 పాఠాలకు సంబంధించిన కీలక అంశాలపై వివరణ ఇవ్వడమే కాకుండా 15 సెకండ్లతో భారతదేశ పటం, 30 సెకండ్లలో ప్రపంచపటం గీయడం ఎలాగో నేర్పించడం జరిగింది. విద్యాప్రమాణాలకు అనుగుణంగా జవాబురాయడం వివరించిన తీరు విద్యార్థులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బీసీ మంత్రులు రాజీనామా చేయాలి



**ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి9 ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌లో బీసీ సంక్షేమానికి తక్కువ నిధులు కేటాయించినందుకు నిరసనగా బీసీ మంత్రులు తమ మంత్రి పదవులకు రాజీనామా చేయాలని బీసీ జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు డిమాండ్‌చేశారు. రాష్ట్ర బడ్జెట్‌లో బీసీలకు తక్కువ నిధులు కేటాయించినందుకు నిరసనగా కేయూ పూలే విగ్రహాల ముందు చేపట్టిన నిరసన కార్యక్రమంలో డాక్టర్ శేషు పాల్గొని మాట్లాడారు. రెండులక్షల 90వేల కోట్లరూపాయల తెలంగాణ బడ్జెట్‌లో 52శాతం ఉన్న బీసీలకు కేవలం రెండుశాతం మాత్రమే నిధులు కేటాయించారని విమర్శించారు. ఎంబీసీ బీసీ కార్పోరేషన్లకు 12 కుల ఫెడరేషన్లకు నిధులు తగ్గించడమే కాదు నామమాత్రపు నిధులను మాత్రమే బడ్జెట్‌లో కేటాయించారని, బీసీ సంక్షేమానికి తక్కువ నిధులు కేటాయించడం వలన బీసీ విద్యార్థులకు పూర్తిగా ఫీజు రియంబర్స్‌మెంట్ చెల్లించడం లేదని, అలాగే పూలే విదేశీ విద్యాజ్యోతి పథకం ద్వారా కొద్దిమంది విద్యార్థులకు మాత్రమే అవకాశం కల్పిస్తున్నారన్నారు. బీసీలకు వ్యక్తిగత రుణాలను కూడా నిలిపివేశారని, 34వేల కోట్ల రూపాయల బడ్జెట్ పెరిగితే బీసీలకు అదనంగా కేటాయించింది కేవలం 530కోట్లు మాత్రమే అని, బీసీలకు ఆత్మగౌవర భవనాలు కట్టేబదులు బీసీ విద్యార్థులకు పూర్తి ఫీజులు చెల్లించడం ద్వారా బీసీ విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీసీ జాక్ నాయకులు ధారబోయిన సతీష్, చిన్నాల యశ్వంత్ యాదవ్, ఎర్రబోజు రమేష్, రాము, డేనియల్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీ కార్పొరేషన్‌లో అదనపు లోన్ యూనిట్లు కేటాయించాలి

### -ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్



**హన్మకొండ, ఫిబ్రవరి9 ప్రభాతవార్త :**
మైనార్టీ కార్పిరేషన్ రుణాలు పొందేందుకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి అదనంగా 500 యూనిట్లు కేటాయించాలని కోరుతూ నేడు ప్రభుత్వ చీఫ్‌విప్, వరంగల్ పశ్చిమ శాసనభ్యులు దాస్యం వినయ్‌భాస్కర్ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి వర్యులు కొప్పుల ఈశ్వర్‌కు వినతిపత్రం సమర్పించారు. పశ్చిమ నియోజకవర్గంలో మైనార్టీల సంఖ్య అధికంగా ఉన్నందువలన అదనపు యూనిట్లను కేటాయించి వారి అభివృద్ధికి దోహదపడాలని ఆయన మంత్రి విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా కలెక్టర్ ద్వారా సిఫారసు చేయబడి పెండింగ్‌లో ఉన్నటువంటి 350 దరఖాస్తులకు త్వరితగతిన రుణాలు మంజూరు చేయాలని మంత్రి కోరారు. మైనార్టీ కార్పొరేషన్ ద్వారా మంజూరు చేయబడుతున్న రుణాల ద్వారా మైనారానఈటలకు స్వయం ఉపాధి లభిస్తుందని తద్వారా మైనార్టీలు ఆర్థికంగా అభజవృద్ధి చెందుతున్నారన్నారు. ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ విభాగం అధ్యక్షుడు ఎండి నయిమోద్దిన్ పాల్గొన్నారు.

# కామేపల్లిలో 3,936మందికి కంటి పరీక్షలు

### 672 మందికి కంటి అద్దాలు పంపిణీ



**కామేపల్లి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:**
కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బర్లగూడెం, ముచ్చర్ల, బాసిత్‌నగర్, నెమలిపురి గ్రామ పంచాయితీ, ఆరోగ్య ఉప కేంద్రాలలో నిర్వహించిన కంటి వెలుగు కార్యక్రమంలో ఇప్పటి వరకు 3,936కి కంటి పరీక్షలు నిర్వహించి వారిలో అవసరమైన 672మందికి రీడింగ్ గ్లాసులను పంపిణీ చేయడం జరిగిందని డాక్టర్ నెల్లూరి చందన, హెచ్‌ఈవో బి.దూప్‌సింగ్‌లు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా మరి కొంత మందికి అవసరమైన కంటి అద్దాల కొరకు ఆర్డర్ కూడా చేయడం జరిగిందని తెలిపారు. కాగా బాసిత్ నగర్ కంటి వెలుగు శబిరాన్ని ఎంపీడీవో పీవీఎస్‌ఎన్ గుప్తా సందర్శించారు. శిబిరం నిర్వహణ, సిబ్బంది పనితీరు, గ్రామస్తుల హాజరు, కంటి అద్దాల పంపిణీ తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. పలు సలహాలు, సూచనలు చేశారు. వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

# మహాశివరాత్రి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

**టేకులపల్లి, ప్రభాతవార్త:**
మండలంలోని మద్రాస్‌తండా పంచాయతీ పరిధిలోని కొండంగుల బోడు గ్రామంలో గల శ్రీశ్రీ కొత్తకొండ వీరభద్ర స్వామి వారి మహాశివరాత్రి మహోత్సవము ఈ నెల 17 నుంచి జరుగు ఉత్సవాల గోడపత్రికను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య, టీపీటీఎఫ్ రాష్ట్ర అద్యక్షులు ఇస్లావత్ లక్ష్మణ్‌నాయక్, స్థానిక సర్పంచ్ మాలోత్ రాజేందర్‌నాయక్‌లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. మహాశివరాత్రి రోజున కైలాసనాథ కోణంలో జరిగే వేడుకల్లో పాల్గొనాలని పిలుపు నిచ్చారు. ఈ నెల 17న అంకురార్పణ, 18న స్వామి వారి కళ్యాణం, 23న రథోత్సవం, 24న బండ్ల తిరుగుట(థోపోత్సవం), 25న వసంతోత్సవం, నాగవళి, 4న 16 రోజుల పండుగ నిర్వహించబడునని ఈ కార్యక్రమంను భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్ని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ పూజారి కేలోత్‌శంకర్, జేఏసి విద్యుత్‌శాఖ చైర్మన్ జర్పులా రాజేందర్‌నాయక్, స్థానిక నాయకులు జర్పుల దసురు, జర్పుల హిరాలాల్, లచ్చు, హథీరాం, పత్తి, ఈరు, రాందాస్, బాలాజీ, భద్రం, వీరన్న, వీరసింగ్ తదితరులు పాల్గొన్నారు.




# భారతదేశం వైపు ప్రపంచ చూపు..

### -కేయూ వీసీ ఆచార్య టి.రమేష్




**ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి9 ప్రభాతవార్త :**
నేడు ప్రపంచం మొత్తం భారతదేశం వైపు చూస్తుందని కేయూ వీసీ ఆచార్య టి.రమేష్ అన్నారు. విశ్వవిద్యాలయ యోగ సెంటర్ ఆధ్వర్యంలో సెనెట్‌హాల్‌లో గురువారం నిర్వహించిన వన్స్‌యూత్ చేంజ్ మేకర్స్ ఎలైట్‌మెంట్ ప్రోగ్రాంలో ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులను, ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగించారు. నేటి యువత భారత దేశానికి ఒక వరం అన్నారు. ప్రపంచంలో ఎక్కడాలేని యువ జనాభా భారతదేశంలోనే ఉందన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ భారతీయ యోగా, ధ్యానాన్ని దినచర్యలో ముఖ్యభాగంగా గుర్తించిందన్నారు. ఆరోగ్యభారతం తోనే ఏదైనా సాధ్యం అన్నారు. మార్పును ఆహ్వానించాలని అన్నారు. సమస్యలు, సవాళ్లతో ఒత్తిడి పెరిగిందని, ఒత్తిడి లేకుండా ఎలా జీవించాలో విద్యార్థి తెలుసుకోవాలని అన్నారు. మార్పు అంతర్గతంగా ఉండాలని, జీవితం ఎల్లప్పుడు సంక్లిష్టంగా ఉంటుంది సమస్యను జయించాలని అన్నారు. విశ్వవిద్యాలయ యోగా సెంటర్ సంచాలకులు ఆచార్య ఎస్.జ్యోతి స్వాగతం పలుకగా ఇంజనీరింగ్ కళాశాల ఒప్పంద అధ్యాపకురాలు ఆర్.మంజుల వందనసమర్పణ చేశారు. బోధన బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం శాలువా, జ్ఞాపికతో వైస్‌ఛాన్సలర్ ఆచార్య తాటికొండరమేష్ శ్రీ కృష్ణాజీని సన్మానించారు.

# నేటి నుండి బిజెపి భరోసా శక్తి కేంద్ర స్టీట్ కార్నర్ సమావేశాలు

**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:**
రేపటి నుండి ప్రజాగోస- బిజెపి భరోసా శక్తి కేంద్రం స్ట్రీట్ కార్నర్ సమావేశాలను హనుమకొండ జిల్లా పరిధిలో 241 శక్తి కేంద్రాల పరిధిలో సమావేశాలు జరుగుతున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి తెలియజేసే విధంగా ప్రణాళిక సిద్దం చేయాలన్నారు. ప్రారంభోత్సవ సమావేశానికి ముఖ్య అతిథిగా బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ పాల్గొననున్నారు. శక్తి కేంద్ర స్టీట్ కార్నర్ సమావేశాల విజయవంతం కొరకు ప్రత్యేక కమిటీ సమావేశాలు విజయవంతం చేయడం కొరకు అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నామని బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావుపద్మ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కేసిఆర్ సాగిస్తున్న నియంతృత్వ అవినీతిపూరిత కుటుంబ పాలకు వ్యతిరేకంగా భారతీయ జనతా పార్టీ తెలంగాణ శాఖ అలుపెరగకుండా పోరాడుతుందని సభల ద్వారా ఈ విషయాన్ని క్షేత్ర స్థాయిలో ప్రజలకు తెలిసేలా చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమం 10 ఫిబ్రవరి 2023 నుండి 25 ఫిబ్రవరి 2023 వరకు కొనసాగుతాయనిఅందులో భాగంగా హనుమకొండ జిల్లా పరిధజలోని 780 పోలింగ్ బూత్‌లకు సంబంధించి 241 శక్తి కేంద్రాలలో ఈ యొక్క సమావేశాలు నిర్వహించనున్నట్లు దాని కోసం అన్ని రకాల ఏర్పాట్లు చేశామని, ఈ యొక్క సమావేశాలు పర్యవేక్షించడానికి ప్రత్యేక కమిటీని నియోజకవర్గాల స్థాయిలో ఏర్పాట్లు చేశామని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ స్థాయిలో ప్రారంభోత్సవ సమావేశం హన్మకొండ చౌరస్తాలో ఏర్పాటు చేసినట్లు వారు పేర్కొన్నారు.

వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
శుక్రవారం10, ఫిబ్రవరి, 2023 16 పేజీలు


## సీఎంఆర్ లక్ష్యం పూర్తి చేయాలి



జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య
8లో..

# ఎమ్మెల్యే రెడ్యానాయక్ కాంగ్రెస్ ద్రోహి



2లో..

- బిడ్డ మాలోతు కవిత ఆస్తులను కాపాడడం కోసమే పార్టీ మార్పు
- మియాపూర్‌లో 5ఏకరాల ప్రభుత్వభూమి ఎంపి కవిత కబ్జా
- బూటకపు వాగ్దానాలతో పబ్బం గడుపుతున్న కేసీఆర్ కుటుంబం
- హాథ్ సె హాథ్ యాత్రలో పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

మరిపెడ, ప్రభాతవార్త:

డోర్నకల్ నియోజకవర్గంలో రెడ్యానాయక్‌ను సర్పంచ్‌స్థాయి నుండి మండల సమితి అధ్యక్షునిగా, ఎమ్మెల్యే, మంత్రిస్థాయి పదవులను ఇచ్చిన కన్నతల్లిలాంటి కాంగ్రెస్‌పార్టీకి ద్రోహం చెసి అతని బిడ్డ, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యురాలు మాలోతు కవిత హైద్రాబాద్‌లోని మియాపూర్ ప్రాంతంలో 5ఎకరాల ప్రభుత్వ భూమిని బినామి పెర్లతో కబ్జాచెసిన భూమి బిడ్డ కవితకు దక్కడం కోసం బీఆర్ఎస్‌లోకి వెళ్లడం సిగ్గుమాలిన చర్య అని పెర్కొన్నారు. హాథ్ సె హాథ్ యాత్రలో భాగంగా గురువారం మున్సిపాలిటీ కేంద్రంలో జరిగిన సభలో రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రాన్ని తొమ్మిది ఏళ్లుగా అప్పుల కుంపటిగా మార్చిన గణత సీఎం కేసీఆర్‌దే అని, ఇప్పుడు దేశాన్ని ఏలుతాడట అని ఎద్దేవా చెశారు.

## ఐటిడిఏపై ఏసీబీ

# నిఘా నేత్రం?

- అక్రమాల పుట్టగా మారిన విద్యావిభాగం
- అక్రమ డిప్యూటేషన్‌ల పేరుతో వసూళ్ళ బాగోతం
- కోరినంత చేతులు తడిపితే కోరుకున్న బడికి పోవచ్చు
- ట్రైకార్ ఋణాల మంజూరిలో కోట్ల నిధులు గోల్‌మాల్



2లో..

తాడ్వాయి, ప్రభాతవార్త :

గిరిజనులను అభివృద్ధి చేసేందుకు నెలకొల్పిన ఐటిడిఏ పేరు మరో సారి ఏసీబీ అధికారులు నిఘా నేత్రం పెట్టినట్లు తెలిసింది. విశ్వసనీయ వర్గాల కథనం ప్రకారం రెండు రోజుల క్రితం ఇద్దరు ఏసీబీ అధికారులు సివిల్ దుస్తుల్లో ఐటిడిఏ కార్యాలయాన్ని సందర్శించి ఆయా విభాగాల్లో పనిచేస్తున్న అధికారుల నిర్వాకంపై కూపీలాగి వెళ్ళినట్లు సమాచారం. గత నెల క్రింద ఇంజనీరింగ్ విభాగంలో భవనాలు, రోడ్లనిర్మాణం పనులు చేసిన బిల్లుల కోసం కాంట్రాక్టర్‌ల వద్ద లక్షల రూపాయలు కక్కుర్తి పడగా ఏసీబీ అధికారులు వల పన్ని పట్టుకున్న విషయం విధితమే.

## కేసీఆర్‌కు కర్రుగాల్చి వాత పెట్టండి..!



2లో..

కేసీఆర్ దొర ఎన్నికలుంటే ఫామ్‌హౌస్ నుంచి బయటకు వస్తాడు..!!

వైఎస్ఆర్ టీపీ అధ్యక్షురాలు వైఎస్.షర్మిళ

స్టేషన్‌ఘన్‌పూర్/ రఘునాథపల్లి, ప్రభాతవార్త : రాష్ట్రంలో తొమ్మిదేళ్లుగా అన్నివర్గాల వారిని మోసం చేస్తున్న మోసగాడు కేసీఆర్ అని వైఎస్ఆర్‌టీపీ అధ్యక్షురాలు వైఎస్.షర్మిళ విమర్శించారు. షర్మిళ చేపట్టిన ప్రజాప్రస్తానం పాదయాత్ర 231వ రోజుకు చేరుకోగా గురువారం మధ్యాహ్నం

- ఎంపీ ఎమ్మెల్యేలపై ఘాటైన వ్యాఖ్యలు
- రేవంత్ క్షమాణ చెప్పకపోతే పాదయాత్ర మానుకోట దాటదు : మంత్రి
- రేవంత్ నీవు ఎంత.. నీబతుకు ఎంత : ఎంపీ కవిత
- అభివృద్ధిని చూడలేకనే ఈపేలాపనలు : ఎమ్మెల్యే శంకర్ నాయక్

## రేవంత్ రెడ్డివ్యాఖలతో
## హీటెక్కిన మానుకోట, మరిపెడ




ప్రభాతవార్తప్రతినిధి, మహబూబాబాద్ :
రేవంత్ రెడ్డి చేపట్టిన హాత్ సే హాత్ జోడో యాత్ర మానుకోటలో హీటెక్కింది. రేవంత్ వ్యాఖ్యలకు బిఆర్ఎస్ మంత్రులు ఎమ్మెల్యేలు ఎంపీ స్థానిక ప్రజాప్రతినిదుల కార్యకర్తలు భగ్గుమన్నారు. చేసిన అరోపణలను వెనక్కి తీసుకోవాలి



2లో..

# కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నాకు దిగినపోడుసాగుదారులు

**-పోడు హక్కు పత్రాలు సాగుదారులందరికి ఇవ్వాలని డిమాండ్**

**-ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర వ్యవస్థాపన అధ్యక్షుడు కొర్సానరసింహామూర్తి**

**-రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసం నాగరాజు**



**ములుగు జిల్లా, ప్రభాతవార్త :** ములుగు జిల్లాలో అటవీ హక్కుల చట్టాన్ని అమలు చేయకపోతే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని ఆదివాసీ నవ నిర్మాణ సేన రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కొర్సా నరసింహామూర్తి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసం నాగరాజు ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించిన సందర్భంగా అన్నారు. పునః పరిశీలనకు వచ్చిన పోడు ధరఖాస్తుల ఫోరం పూర్తిగా లోభూయిష్టంగా ఉందని, ఆదివాసీ నవ నిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు బర్లగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ కొర్సా నరసింహమూర్తి, ఆదివాసీ నవ నిర్మాణ సేవ కార్య నిర్వహక అధ్యక్షుడు వాసం నాగరాజు ఆరోపించారు. గురువారం వెంకటాపురం, వాజేడు మండలానికి చెందిన పోడు రైతులు కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహామూర్తి, నాగరాజు మాట్లాడుతూ .. వెంకటాపురం మండలంలో 1750 పోడు ధరఖాస్తులు చేసుకోగా కేవలం 70 మందికి మాత్రమే అర్హత లభించిందని అన్నారు. ఇదిపూర్తిగా అధికారుల తప్పిదమని అన్నారు. బర్లగూడెం గ్రామాపంచాయతీలో 170 మంది ధరకాస్తులు చేసుకుంటే మొదట విడతలో 12 మందిని ఎంపిక చేశారని, మిగతా 158 ధరఖాస్తులను ఎందుకు పునఃపరిశీలనకు జిల్లా కమిటీకి పంపలేదని ప్రశ్నించారు. అటవీ హక్కుల చట్టం ప్రకారం మూడు సార్లు ఒక ధరఖాస్తుదారుడు అప్పీల్ చేసుకునే వెసులుబాటు ఉందని తెలియజేశ్నారు. పునఃపరిశీలన ధరఖాస్తుఫారంలో ధరఖాస్తుదారుడికి నష్టం వాటిల్లేవిధంగా 2005 తరువాత సాగులో ఉన్నామని రాసి ఉందని తెలియజేశారు. దీని తక్షణమే తొలగించాలని అన్నారు. 2005 తరువాత సాగులో ఉంటే అటవీ హక్కుల చట్టం ప్రకారం హక్కు పత్రాలు ఎలా ఇస్తారని, ఇది కుట్ర పూర్వకంగా ఉందన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో సాదారణ గ్రామ సభలకు తావులేదని, కేవలం పెసా గ్రామసభలు మాత్రమేపెట్టాలని తెలియజేశారు. పోడు భూముల ధరఖాస్తులు పునఃపరిశీలన పెసా గ్రామసభ ద్వారా మాత్రమే జరగాలని డిమాండ్ చేశారు. కానీ అధికారులు పెసా గ్రామసభలు నిర్వహించడం లేదన్నారు. అధికారులే రహస్యంగా లబ్ధిదారుడికి ఇంటికి వెళ్లి మోసపూరితంగా సంతకాలు తీసుకుంటున్నారని ఆర్డీవో రమాదేవీకి తెలియజేశారు. వెంకటాపురం, వాజేడు మండలాల్లో పెసా గ్రామ సభ పెట్టి ధరఖాస్తులను స్వీకరించాలని కోరారు. సర్వే చేయని పోడు భట్టులను తక్షణమే సర్వే చేయాలని, సాగులో ఉన్న వారందరికి హక్కు పత్రాలు ఇవ్వాలని, ఆర్డీవో రమాదేవీని కోరారు. ఏజెన్సీ ప్రాంతంలో షెడ్యూల్డ్ చట్టాలకు అనుగుణంగా పెసా గ్రామసభ ద్వారా పునఃపరిశీలన ధరఖాస్తులను స్వీకరించే విధంగా, పోడు రైతులకు కోరిన విధంగా అధికారులను ఆదేశిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మిచ్చా వెంకటరమణ, వాజేడు, వెంకటాపురంపోడు రైతులు పాల్గొన్నారు.

ములుగు వార్త

## దుర్భరంగా మారిన గిరిజన గ్రామాలు



**ఏటూర్‌నాగారం, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త:** ఏటూర్‌నాగారం మండల పరిధిలోని లింగారం పురం గ్రామాన్ని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి తాటి కృష్ణ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆ గ్రామంలో కాలినడకన అక్కడ ఉన్న ఆదివాసీలతో కలియ తిరిగారు. ఈ సందర్భంగా అక్కడ పగుళ్లు తేలి ఉన్న పాఠశాల భవనాన్ని చూసి దాని గురించి ఆరా తీశారు. వర్షాకాలం వస్తే భవనం మొత్తం కురుస్తుందని, గోగుపల్లి నుంచి లింగాపురం వరకు కనీస రోడ్డు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గిరిజనులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. లింగాపురం గ్రామం ఐటీడీఏకు కూతవేటు దూరంలో ఉంటుందని అయినా రోడ్డు సౌకర్యం లేదని ఆవేధన వ్యక్తం చేశారు. ఎవరైనా జబ్బున పడితే ఎడ్లబండ్లు కూడా నడవదని, కావిడిలో కట్టుకొని ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని మోసుకుపోతున్నామని ఆయన దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని ఈ పరిస్థితి అత్యంత దురదృష్టకరమన్నారు. స్కూల్ భవనం పగుళ్లు తేలి వర్షం కురుస్తుంటే అధికారులు పట్టించుకోక పోవడం బాధాకరమన్నారు. వెంటనే సంబంధిత అధికారులు లింగాపురం గ్రామానికి రోడ్డు సౌకర్యంతో పాటు శిథిలావస్థలో ఉన్న , స్కూల్ భవన నిర్మాణ పనులు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ మండల అధ్యక్షులు గండేపల్లి సత్యం, మండల ప్రధాన కార్యదర్శి గద్దల హరిబాబు, మండల ఉపాధ్యక్షులు కర్నె సంపత్, ఏటూర్‌నాగారం శక్తి కేంద్రం ఇంచార్జి వావిలాల జనార్ధన్, కిసాన్ మోర్చ మండల ఉపాధ్యక్షులు సోయం భద్రి ,పోరెడ్డి వెంకన్న, బూతన కార్యదర్శి కప్పల రవి, ఈసం శోభన్, కారం శ్రీను, మడకల బొజ్జయ్య, పకో లక్ష్మణ్, సోడి అరుణ్, తాటి భాను తదితరులు పాల్గొన్నారు.


## రేవంత్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు ఖండించిన బీఆర్ఎస్

**ఏటూర్‌నాగారం, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త:** తెలంగాణకు సింహ అయినటువంటి ప్రగతి భవన్‌ను గ్రానైట్లతో కూల్చివేయాలని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ గురువారంబీఆర్ఎస్ మండల అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. అనంతరం బీఆర్ఎస్ అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్ మాట్లాడుతూ శాంతి అహింస మార్గంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీజీ స్వాతంత్రం తెస్తే అదే మార్గంలో ప్రియతమ నాయకులు సీఎం కేసీఆర్ తెలంగాణను సాధించారని అన్నారు. ఎవడికి పుట్టావురా బిడ్డా అంటే ఎక్కెక్కి పడి ఏడ్చినట్లు ఏ ఆర్టీ కాని రేవంత్ రెడ్డి స్వాతంత్రం సాధించిన కాంగ్రెస్‌ను కించపరిచే విధంగా దేశ ద్రోహిలా కూల్చివేతలు, అసంబద్ధ వ్యాఖ్యలు చేసిన రేవంత్‌ను ఎంపీ పధవి నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. పళ్ల బుచ్చయ్య, ముడతలపెల్లి మోహన్, మండల పార్టీ అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్, జిల్లా కోఆప్షన్ సభ్యులు వలి యాబీ సలీం, ఎంపీపీ విజయ నాగరాజు, సీనియర్ నాయకులు నూతి కృష్ణమూర్తి, మల్లారెడ్డి, సప్పిడి రాంనర్సయ్య, కూనూరు మహేష్ గౌడ్, ఈసం రామ్మూర్తి, సయ్యద్ సర్దార్‌పాషా, దన్నపునేని కిరణ్, కమ్మరి చంద్రబాబు, అల్లి శ్రీనివాస్, మాదరి రామయ్య, గండేపెల్లి నర్సయ్య, రాంబాబు, ఆనంద్, జాడి భోజా రావు, మోహన్, కందగట్ల శ్రీనివాస్, పాలకుర్తి విజయ్, మందపల్లి చంద్రం, వావిలాల ముత్తయ్య, అట్టిక నాగేశ్వ రరావు, దేవుపల్లి సమ్మయ్య, ఆరీఫ్, సాయిని శ్రీను, రామకృష్ణ, నారా ప్రశాంత్, రాంబాబు, శంకర్, రాంబాబు, తిరుపతి, మరేష్, కుర్మ శ్రీనివాస్, సత్యం, లక్ష్మణ్, ఉన్నారు.

# వేస్తున్న రోడ్డును అడ్డుకున్న బిఆర్ఎస్ నాయకులు

**నిలిపి వేసిన రోడ్డును వెంటనే మొదలు పెట్టాలి**

**గ్రామ పంచాయితీ కార్యాలయం ముందు ఆంధోళన చేస్తాం**



**మంగపేట ఫిబ్రవరి9, ప్రభాతవార్త** మంగపేట మండలంలోని మేజర్ గ్రామ పంచాయితీ కమలాపురం పాతూరులో సీసీ రోడ్డు మంజూరు కావడంతో అనేక సంవత్సరాలుగా ఉన్న సమస్య తీరింది అనుకున్న సమయంలో ఆరోడ్డును కమలాపురం గ్రామానికి చెందిన ఓ బిఆర్ఎస్ నాయకుడు అడ్డుకున్నాడని అక్కడి వారు తెలుపుతున్నారు. నిలిపి వేసిన రోడ్డును వెంటనే ప్రారంభించాలని గ్రామస్తులు కోరుతున్నారు. లేకుంటే గ్రామ పంచాయితీ కార్యాలయం ముందు ఆంధోళన చేస్తాని వారు హెచ్చరిస్తున్నారు.

కమలాపురం గ్రామం ప్రారంభం నుండి ఉన్న పాతూరులో గత 80సంవత్సరాలుగా రోడ్లు అస్థవ్యస్తంగా ఉన్నాయి. అయితే పాతూరులో కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకుడు బట్టరుశెట్టి గౌతంకుమార్ ఇంటి ప్రక్కన ఉన్న రోడ్డును గ్రామ సభలో తీర్మాణం చేసి రోడ్డు పనులు ప్రారంభించి వేస్తున్న క్రమంలో కొంత వరకు వేసిన రోడ్డును స్థానిక ఒక బీఆర్ఎస్ నాయకుడు వెంటనే పనులను నిలిపి వేయాలని స్థానిక, మండల, జిల్లా నాయకులపై ఒత్తిడి చేశారు. అదే విధంగా అధికార పార్టీని అడ్డు పెట్టుకుని జిల్లా స్థాయి నాయకుడితో స్థానిక నాయకులపై ఒత్తిడి చేయడంతో పోస్తున్న రోడ్డును నిలిపి వేశారు. రోడ్డుపై పోసిన కంకరను తీసివేయించారని స్థానికులు తెలిపారు. కొంత మంది రోడ్డును నిలిపి వేసిన సమయంలో ఇఓను అడగగా త్వరలోనే రోడ్డు వేస్తామని హామీ ఇచ్చిన గ్రామ కార్యదర్శి నేటికీ ఆరోడ్డు వైపు కన్నెత్తి చూడటం లేదని. గత 3నెలలుగా ఆరోడ్డు పనులు నిలిపి వేసిన అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు.

### రోడ్డు పనులను నిలిపి వేశారు: పుల్లంశెట్టి రామారావు



అనేక సంవత్సరాలుగా పాతూరు రోడ్లు దయనీయంగా ఉన్నాయని ఈమధ్యనే రోడ్లు వేస్తున్నారని అదే క్రమంలో మాఇంటి ప్రక్కన రోడ్డు మంజూరు అయ్యిందని తెలుపడంతో సంతోషపడ్డామని చివరకు రోడ్డు పనులు ప్రారంభించి రోడ్డును సరి చేసి కంకర పోశారని 2రోజుల తర్వాత రోడ్డు ఆగి పోయిందని పోసిన కంకరను ఎత్తు కెళ్ళారు. ఇదేమి అని అడగ్గా ఇక్కడ రోడ్డు వేయడం లేదని తెలిపారని రామారావు తెలిపారు. ఈరోడ్డును ఒక బీఆర్ఎస్ నాయకుడు ఆపినట్లు తమకు తెలిసిందని నాయకులు అభివృద్ధి చేయాలని అభివృద్ధిని ఆపడం సరైంది కాదని వెంటనే ఆనాయకుడు పద్ధతి మార్చుకుని ఆగి పోయిన రోడ్డును మళ్ళీ వేయించాలని ఆయన డిమాండ్ చేశారు.

### రోడ్డు వేసినాకనే ఓట్లకు రావాలి : చింతా నాగేశ్వర్‌రావు



పాతూరులో రోడ్డు పనులను అడ్డుకుని తప్పు చేసిన బిఆర్ఎస్ నాయకుడు ఆయన పద్ధతి మార్చుకుని ఆపిన రోడ్డును మళ్ళీ వేయించాని రోడ్డు వేసిన తర్వాతనే మావాడకు వచ్చి ఓట్లు అడగటానికి అధికార పార్టీ నాయకులు రావాలని నాగేశ్వర్‌రావు పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో ఓట్లు అడగటానికి ఏవిధంగా వస్తారని ఆయన ప్రశ్నించారు. గ్రామం పుట్టినప్పుడు ఉన్న రోడ్డు నేటికీ మట్టి రోడ్డుగానే ఉందని పాతూరుపై ఎందుకంత వివక్ష అని ఆయన ప్రశ్నించారు. నాయకులు ఇబ్బంది కరంగా ఉన్న రోడ్లను చూసి ఆక్కడ నూతనంగా రోడ్లు వేయించాలని అదే నాయకుడి గొప్పతనమని ఏదో పంతానికి పోయి అధికార పార్టీని అడ్డు పెట్టుకుని అధికారులను బెదిరించి నిన్న మొన్న ఇళ్ళు కట్టుకున్న కాడ ఇక్కడి రోడ్డును తీసుకెళ్ళి అక్కడ పోశారని ఇదెక్కడి న్యాయమని ఆయన ప్రశ్నించారు. ఆయన రోడ్డు వేయడు వేరే వారు వేస్తుంటే అడ్డుకుంటాడు ఇదెక్కడి న్యాయమని ఆయన ప్రశ్నించారు. సంబందిత అధికారులు వెంటనే స్పందించి మంజూరు అయిన రోడ్డునే వేయాలని లేకుంటే గ్రామ పంచాయితీ కార్యాలయం ముందు ఆంధోళన చేస్తామని వారు హెచ్చరించారు.

# ఘనంగా సమ్మక్క సారలమ్మ జాతర

## తండోపతండాలుగా తరలి వచ్చిన భక్తులు

## శివసత్తుల పూనకాలతో తులతూగిన ఆలయ ప్రాంగణం

**మహాముత్తారం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త**

మహాముత్తారం మండలంలోని బోర్లగూడెం, నిమ్మగూడెం గ్రామాలలో ఆదివాసీల ఆరాధ్య దైవలైన శ్రీ సమ్మక్క-సారలమ్మ జాతరను బుధ, గురువారాలు ఆలయ నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో శివసత్తుల పూనకాలతో మారుమ్రోగింది. బోర్లగూడెం సమీపంలోని మొండిగుట్ట వద్ద సమ్మక్కను తీసుకు వచ్చేందుకు పూజారులు నియమ నిష్టలతో తరలి వెళ్లి గుట్ట వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, బాజభజంత్రీలు ఆరాడంబరాలతో సమ్మక్కను గద్దెల వద్దకు ఆగమనం చేశారు. ప్రజలు, భక్తులు తండోపతండాలుగా తరలి వచ్చి తమ మొక్కులను సమర్పించుకున్నారు. వివిధ గ్రామాల నుండి తరలి వచ్చిన ప్రజలు ఎదురుకోలు పిల్లలతో పాటు టెంకాయలు కొట్టి కట్నకానుకలు సమర్పించుకున్నారు. అందరూ ఆయురారోగ్యాలతో ఉండడంతో పాటు పాడి పంటలు సమృద్ధిగా పండాలని అమ్మవార్లను వేడుకున్నారు. ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గంట వనజ-కొండాల్ రెడ్డి, ఉపసర్పంచ్, ఆలయ ఛైర్మన్ ఇనుముల సువర్ణ-మల్లేష్, నాయకపోడ్ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు గొట్టం భూమయ్య, వర్కింగ్ ప్రసిడెంట్ కండెల రాంచందర్, ఉపాధ్యక్షులు బెల్లంకొండ పోచయ్య, మండల అధ్యక్షుడు రాంనేని వెంకట్రాజం, తుడుందెబ్బ వర్కింగ్ ప్రసిడెంట్ గొరిగె కిరణ్, సుంకరి మల్లయ్య, నాయకపోడ్ సేవా సంఘం మంథని డివిజన్ ప్రచార కార్యదర్శి బైరి కొమ్మయ్య, బిఆర్ఎస్ నాయకులు అజ్మీర ధరమ్ సింగ్, ముదురుకోళ్ల రవి తదితరులు పాల్గొన్నారు.





# వీరభద్రున్ని దర్శించుకున్న రేవంత్‌రెడ్డి



**కురవి,ఫిబ్రవరి09,ప్రభాతవార్త:**

కురవి మండలకేంద్రంలోని శ్రీభద్రకాళిసమేత వీరభద్ర స్వామిని టీపిసిసి రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి గురువారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో,అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆయలంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద ఆశీర్వచనం తీసుకున్నారు. అనంతరం తీర్థప్రసాదాలు అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సత్యనారాయణ,అర్చకులు అనిల్‌కుమార్‌శర్మ, శ్రీనివాస్,విజయ్‌కుమార్, శివుడు, శ్రీకాంత్, డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు రాంచంద్రునాయక్, మాలోతు నెహ్రూనాయక్, మాజీ కేంద్రమంత్రి బలరాంనాయక్, నారాయణ రాజేందర్‌కుమార్, బాలగాని శ్రీనివాస్‌గౌడ్, మహేందర్‌రెడ్డి, మోహన్‌రావు, వీరభద్రం,వీరన్న, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఉస్మానియా జర్నలిజంలో

# సంగాని మల్లేశ్వర్‌కు డాక్టరేట్

**ఎడ్యుకేషన్ కేయూ, ప్రభాతవార్త :**



కేయూ జర్నలిజం విభాగాధిపతి డాక్టర్ సంగాని మల్లేశ్వర్‌కు ఉస్మానియా విశ్వవిద్యాలయం జర్నలిజం అండ్ కమ్యూనికేషన్ విభాగం నుంచి డాక్టరేట్ పొందారు. ప్రొ.పి.ఎల్.విశ్వేశ్వరరావు పర్యవేక్షణలో సుపరిపాలనలో మీడియా పాత్ర: ఎ కేస్ స్టడీ ఆఫ్ తెలంగాణ స్టేట్ అన్న అంశంపై సమర్పించిన సిద్ధాంత గ్రంథానికి ఉస్మానియా విశ్వవిదానయలయం డాక్టరేట్ ప్రకటించింది. గతంలో కేయూ నుంచి పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో ప్రొ.మురళీమనోహార్ ఆధ్వర్యంలో చేసిన పరిశోధనకు గాను సంగాని మల్లేశ్వర్ మొదటి పీహెచ్‌డీ పొందిన విషయం విధితమే. డాక్టర్ మల్లేశ్వర్ జర్నలిజంలో డాక్టరేట్ సాధించడంపట్ల అటు కేయూ ఇటు ఓయూకు చెందిన అకాడమిక్ పరిపాలకులు, అధ్యాపకులు, విద్యార్థులు, నాన్‌టీచింగ్ సిబ్బంది అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

# ఎస్సీ,ఎస్టీ విద్యుత్ వినియోగదారులకు మీటర్లు తప్పనిసరి

## అవగాహన కల్పించిన విద్యుత్ అధికారులు



**నడికూడ, ప్రభాతవార్త :**

ఎస్సీ,ఎస్టీ విద్యుత్ వినియోగదారులు వారి ఇంటికి విద్యుత్ మీటర్లు బిగించకొని ప్రభుత్వం కల్పించిన ఉచిత 100 యూనిట్ల సిబ్సిడిని సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్ అధికారులు తెలిపారు.దీనిపై నడికూడ మండల కేంద్రంలో ఎస్సీ వాడలో పరకాల ఏడిఈ దేవేందర్ నాయక్,నడికూడ మండల ఏఈ విశ్వప్రసాద్ గురువారం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.మీటర్లు లేకుండా విద్యుత్ వినియోగించుకోవడం వల్ల విజిలెన్స్ అధికారులు వచ్చినపుడు విద్యుత్ చౌర్యం కేసులు అవుతున్నందున ముందుగా అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు.మీటర్లు లేకుండా కొక్కాలు తగిలించి వినియోగించినట్లయితే జరిగే ప్రమాదాలను వివరించారు.అలాగే మీటర్లు లేకుండా కొక్కాలు తగిలించి వినియోగించడం నేరమని తప్పనిసరిగా మీటర్లు లేని ప్రతి ఒక్కరు తమ ఇండ్లకు మీటర్లు బిగించుకోవాలన్నారు.రెండు సార్లు విద్యుత్ చౌర్యం కేసులో చిక్కుకున్నట్లయితే నాన్‌బెయిల్ కేసులు కూడా అవుతాయన్నారు.అంతే కాకుండా మీటర్ లేని ఇంట్లో అద్దెకు ఉన్న వారు విద్యుత్ మీటర్ లేకుండా విద్యుత్ వాడినట్లయితే వారు కూడా విద్యుత్ చౌర్యం చేసినవారవుతారని అధికారులు వెల్లడించారు.మీటర్ లేని వారు వెంటనే మీసేవా కేంద్రాల్లో 970 రూపాయలు కట్టి మీటర్ పొంది బిగించుకొని వినియోగించుకోవాలని లేనిచో చర్యలు తప్పవవని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఊర రవిందర్‌రావు,వార్డు సభ్యులు,ఎమ్మార్పీఎస్ నాయకులు దుప్పటి మొగిలి,ఎస్సీలు,విద్యుత్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగా పనిచేయాలి

## రాష్ట్ర సమాచార కమీషనర్ డాక్టర్ గుగులోతు శంకర్‌నాయక్





**మహబూబాబాద్,ఫిబ్రవరి09,ప్రభాతవార్త:**

బాధ్యతగా ప్రతి ఉద్యోగి పనిచేసినప్పుడే ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు చెరుతాయని రాష్ట్ర సమాచార శాఖ కమీషనర్ డాక్టర్ గుగులోతు శంకర్‌నాయక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం ప్రకారం నమోదైన పలు కేసులకు సంబంధించిన వివరాలపై అధికారులతో సమీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పలు కేసులకు సంబందించిన ధరఖాస్తులను పరిశీలిస్తు శాఖల వారిగా సంబందిత అధికారులను సమాచార హక్కు చట్టం ప్రకారం సమాచారం అందించడానికి విధులు సవ్యంగా నిర్వర్తించాలని అధికారులను ఆదేశించారు.

సమాచార శాఖ ఆదేశాలు తూచా తప్పకుండా పాటించి ధరఖాస్తుదారులకు కచ్చితంగా సమాచారం అందించాలని, నిర్లక్ష్యం వ్యవహరించకుండా ప్రతి అధికారి బాధ్యతగా పనిచేయాలన్నారు. చట్టంలో ఉన్న ప్రతి సెక్షన్‌కు సమాధానం ఎలా ఇవ్వాలో తెలుసుకోవాలని సూచించారు. ఈ సమీక్షలో జిల్లా అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

**కంటినిండా కునుకు తీస్తున్న ఉద్యోగులు..**

జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సమాచారహక్కు చట్టం ప్రకారం ప్రతి వ్యక్తికి బాధ్యతగా ప్రభుత్వ శాఖల అధికారులు వ్యవహరించాలని రాష్ట్ర సమాచార హక్కుచట్ట కమీషనర్ డాక్టర్ గుగులోతు శంకర్‌నాయక్ చర్చిస్తుంటే మరో పక్క కొంతమంది ప్రభుత్వ అధికారులు కంటినిండ కునుకుతీస్తూ సమాచార హక్కుచట్టం కమీషనర్ చెప్పె మాటలు వినకుండా వ్యవహరించడంతో పలువురు అసహనం వ్యక్తం చెస్తున్నారు. ఇలాంటి అధికారులపై చర్యలు తీసుకోవాలని లేకుంటె ప్రజల సమస్యలు అలాగే ఉంటాయని అంటున్నారు.

# డాక్టర్ సాంబయ్య అకాల మరణం తీరని లోటు

## గ్రామీణ దన్వంతరి వైద్యుల సంఘం అధ్యక్షుడు డా. సత్యనారాయణ

**హసనపర్తి ప్రభాతవార్త ఫిబ్రవరి 09:**



హసన్ పర్తి మండలంలోని ప్రముఖ వైద్యులు డాక్టర్ సాంబయ్య అకాల మరణం తీరని లోటని గ్రామీణ దన్వంతరి వైద్యుల సంఘం అధ్యక్షుడు డా. సత్యనారాయణ అన్నారు. ఆయన అకాల మరణం తెలుసుకుని వారి ఇంటికి వెళ్లి ఆయన మృతదేహానికి పూలమాల వేసి నివాలులు అర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యులు డా.అజితన కుమార్, డా.భద్రయ్య, డా.రమణాచారి, డా.శేఖర్. తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మణీయ ఫాసిజాన్ని వ్యతిరేకిద్దాం

## పోడుభూముల పట్టాల కోసం పోరాడుదాం

## ప్రగతిశీల మహిళా సంఘం జాతీయ కన్వీనర్ వి.సంధ్య

**మహబూబాబాద్ రూరల్,ఫిబ్రవరి09,ప్రభాతవార్త:**

నేటి సమాజంలో హిందుత్వ,బ్రహ్మణీయ ఫాసిజానికి వ్యతిరేకంగా పోరాటం చెస్తూ పొడుభూముల పట్టాల కోసం పోరాడుదామని ప్రగతిశీల మహిళా సంఘం జాతీయ కన్వీనర్ వి.సంధ్య అన్నారు.ఈ నెల 7,8వ తేదీల్లో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని రాష్ట్ర ప్రగతిశీల మహిళా సంఘం 3వ మహసభలు నిర్వహించగా గురువారం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. తరతరాలుగా ఆదివాసిలు దోపిడి పాలకులకు వ్యతిరేకంగా పోరాటాలు చెశారని, తెలంగాణలో వారు చెస్తున్న పోరాటాలు సమాజానికి మార్గం చూపుతాయని అన్నారు. అడవులను కబ్జాచేసి కార్పోరేట్ సంస్థలకు అప్పగించెందుకు అటవీ హక్కుల చట్టాన్ని మోదీ ప్రభుత్వం నిర్వీర్యం చెస్తుందన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం పొడుభూములను బలవంతంగా లాక్కుంటూ బడా పారిశ్రామిక వెత్తల కోసం మహిళలపై దాడులు చెస్తున్నారని అన్నారు.ప్రభుత్వం వెంటనే పొడుభూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చెశారు. ఈ కార్యక్రమంలో ఎం.సరళ, నర్సక్క, సుభద్ర, పద్మ, నిర్మల, సుగుణ, కృష్ణవేణి, లక్ష్మి, శారధ పాల్గొన్నారు.



## శ్రీ భక్త హనుమాన్ ఆలయంలో దేవతా మూర్తుల విగ్రహా ప్రతిస్టాపన

### ఆలయ కమిటి సభ్యులు కార్యనిర్వాహక అధ్యక్షులు ఆడెపు వెంకటేశ్వర్లు

**వరంగల్ ప్రభాతవార్త ఫిబ్రవరి 09:**
గ్రేటర్ వరంగల్ చింతల్ ప్రాంతంలో గల శ్రీ భక్త హనుమాన్ దేవస్థానం అధ్వర్యంలో శ్రీ పంచాయుతన రామలింగేశ్వర స్వామి. లలిత త్రిపుర సంధరీదేవి విగ్రహా ప్రతిష్ఠాపన కార్యక్రమం అంగరంగ వైభవంగా నర్విహించడం జరుగుతుంది. గురువారం శ్రీ పంచాయుతన రామలింగేశ్వర స్వామి. లలిత త్రిపుర సంధరీదేవి, సుబ్రమణ్యేశ్వర స్వామి విగ్రహా ప్రతిష్ఠకు ముఖ్య అతిదులుగా శ్రీ కాల నాగ మహార్షి శ్రీ మహాకాళేశ్వర క్షేత్రం ప్రధాన ఆచార్యులు కాల ఋషి మఠం పీఠాధిపతి వారిచే ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమానకి స్థానిక ప్రజలు మహిళలు ప్రత్యేక పూజలు పారాయణం, ఊరేగింపు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని తమ భక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులు, స్దానిక కార్పోరేటర్, ఆలయ గౌరవ అధ్యక్షుడు వీర ప్రతాప్, గౌరవ సలహాదారులు జూలపెల్లి సుగుణాకర్, ఓరుగంటి రవికుమార్, ప్రధాన కార్యదర్శి అంకాటి శేఖర్, తుంగ విజయ్, గుండేటి రాజు, సిద్ద రాజు, ఓరుగంటి రాజు, కారంపొడి రాజు, అంబటి అనిల్, దుస్స శ్రీధర్, ముదిగొండ పాపయ్య, తదతర కమిటి సభ్యులు స్థానికులు పాల్గొన్నారు.



## వరంగల్ తూర్పులో ఆయుష్మాన్ భారత్‌కు ఆశేష స్పందన

### మూడు వారాలుగా ఆయుష్మాన్ భారత్ నమోదు కేంద్రాలు
### అన్ని డివిజన్ కేంద్రాల్లో ప్రజలు నమోదు చేసుకోవాలి
### వరంగల్ తూర్పు కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు



**వరంగల్ ప్రభాతవార్త ఫిబ్రవరి 09:**
భారతీయ జనతా పార్టీ దేశ స్థాయిలో ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెడుతున్న ఆయుష్మాన్ భారత్‌ను వరంగల్ తూర్పులోని అన్ని డివిజన్ కేంద్రాల ప్రజలు నమోదు చేసుకోవాలని వరంగల్ తూర్పు కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు అన్నారు. గురువారం 23వ డివిజన్‌లో స్తానిక బిజెపి కార్పోరేటర్ ఆడెపు స్వప్న ఆద్వర్యంలో ప్రారంభించిన ఆయుశ్మాన్ భారత్ నమోదు కార్యక్రమాని కుసుమ సతీష్ బాబు ముఖ్య అతిధిగా పాల్గొని ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ ఆయుష్మాన్ భారత్ భీమా పేద ప్రజలకు ఒక వరం అని తూర్పు నియోజక వర్గంలోని అన్ని డివిజన్ కేంద్రాల్లో ఉచితంగా అందించడానికి ఆన్‌లైన్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఆయుష్మాన్ భారత్‌లో నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరొకి కార్డు వస్తుందని ఈ కార్డుతో సమారు 167 రకాల జబ్బులకు వర్థిస్తుందని తెలిపారు. రాష్ట్రంలోని ఆరోగ్యశ్రీ లాంటి పథకాలు రాష్ట్రం వరకు మాత్రమేనని కాని ఆయుష్మాన్ భారత్ లాంటి భీమా పథకాలు దేశంలోని అన్ని ఆర్ష్టాల్లో చెల్లుబాటు అవుతుందని అన్నారు. ఆయుష్మాన్ భారత్‌లో నమోదు చేసుకోడానికి వరంగల్ తూర్పు నియోజక వర్గంలో 24డివిజన్లలో ప్రతి ఒక్క డివిజన్‌లో మూడు రోజుల పాటు ఉచిత ఆన్‌లైన్ సేవలు అందిస్తామని తెలిపారు. ఆ తదనంతరం ప్రత్యేక కేంద్రం అందుబాటులో ఉంచుతామని దీనిక డివిజన్ స్థాయిలోని ప్రతి ఒక్క బూతు స్థాయి అధ్యక్షుడు స్థానిక ప్రజలకు ఆయుష్మాన్ భారత్ వచ్చేల చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో చేనేత సెల్ కన్వీనర్ గుంటుకు శ్రీధర్, ఒబిసి మోర్చా ఉపాధ్యాక్షుడు వెంకటేశ్వర్లు, డివిజన్ సెక్రెటరి గుండా ప్రభాకర్, గజ్జెల ఓంకార్, కావ్య,వైస్ ప్రెసిడెంట్ కందకట్ల మల్లిఖార్జున్, మన్‌కి బాత్ ఇంచార్జి వంగ సంపత్, ఆడెపు రాంకుమార్, డివిజన్ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చలో ఢిల్లీ కార్యక్రమం జయప్రదం చేయండి

### సిఐటియు వరంగల్ జిల్లా కమిటి

**మామునూర్ ప్రభాతవార్త ఫిబ్రవరి 09:**
సిఐటియు వ్యవసాయ కార్మిక రైతు సంఘం ఆద్వర్యంలో ఉర్సు గుట్ట కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు మాలోతు సాగర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిదిగా జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి పాల్గొన్నారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఎప్రిల్ 5న చలో ఢిల్లీ మజ్దూర్ కిసాన్ సంఘర్షన ర్యాలీని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. బిజెపి అధికారంలోకి వచ్చాక కార్మిక వ్యతిరేక చట్టాలను అమలు చేస్తూ కార్మికులకు పని భద్రత, కనీస వేతనాలు, ఈఎస్ఐ, పిఎఫ్ లాంటి సౌకర్యాలను దూరం చేసే పరిస్థితి తీసుకు వచ్చిందని అన్నారు. నాలుగు కార్మిక వ్యతిరేక చట్టాలను అమలు చేసి కార్పోరేట్ సంస్థలను బతికిస్తుందని ఒక పక్క అధిక ధరలు పెంచుతూ సామాన్యులపై భారం మోపుతుందని అన్నారు. కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ సంపన్న వర్గాలకు తప్ప పేద ప్రజలకు కార్మిక వర్గానికి లాభం లేదని ప్రభుత్వ రంగాలను అమ్ముతూ దేశాన్ని అతలా కుతలం చేస్తున్నారని అన్నారు. ఢిల్లీలో జరగబోయే సంఘర్షణ ర్యాలీకి దేశం నలుమూలల నుండి రైతులు పాల్గొని మోడీ ప్రభుత్వానికి



తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యాక్షుడు ఇనుముల శ్రీనివాస్, వ్యవసాయ కార్మిక రైతు సంఘం జిల్లా కార్యదర్శి భూక్య సమ్మయ్య, నమిల్ల స్వామి, పుచ్చకాయ కృష్ణారెడ్డి, అక్కనపెల్లి యాదగిరి, మీరన సాజియా, రాధిక, ఆకుల మురళి, కోరబోయిన కుమారస్వామి, సిఐటియు నర్సంపేట కన్వీనర్ గుజ్జుల వెంకన్న, గున్నాల ప్రభాకర్, మూడెడ్ల ఉపేందర్, శ్రీవాణి, దివ్య తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి కార్యకర్తలపై అక్రమ కేసులు దుర్మార్గమైన చర్య

### అక్రమ కేసులు వెంటనే ఉపసంహరించుకోవాలి
### బిజెపి మండల అధ్యక్షుడు కట్కూరి అశోక్ రెడ్డి

**కమలాపూర్ ప్రభాతవార్త ఫిబ్రవరి 09:**
మండలంలోని బిజెపి కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టడం దుర్మార్గమైన చర్య అని కేసులను వెంటనే ఉప సంహరించుకోవాలని కమలాపూర బిజెపి మండల అధ్యక్షుడు కట్కూరి అశోక్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల ఫిభ్రవరి 5న హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజెందర్ మండల పర్యటనలో పంగిడి పల్లి గ్రామంలో బిఆర్ఎస్ గుండాలు ఎడ్లబండ్లు 15వరకు బైకులు కాపుకాచి దారికి అడ్డంగా ధాడి చేసి ఈ ఘటనకు కారణమైన బిఆర్ఎస్ కార్యకర్తలపై నామ మాత్రపు కేసులు నమోదు చేసి బిజెపి కార్యకర్తలపై ఉద్దేశ పూర్వకంగా అర్ధరాత్రి హన్మకొండ టాస్క్ పోర్స్ అధికారులు తీసుకెల్లి చిత్ర హింసలకు గురి చేసి అక్రమ కేసులు పెట్టడం ధుర్మార్గమైన చర్య అని అన్నారు. ఒక శాషన సభ్యుని వాహనాన్ని అడ్డుకున్న గుండాలను వదిలి తమ ఎమ్మేల్యేకు రక్షనగా కాపాడిన కార్యర్తలపై 323, 326, 506 ఆర్ బై డభ్ల్యూ 149 నాన్ బెయిల్ కేసులు పెట్టడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ విధంగా వ్యవహరించడం ప్రజా సామ్యానికి సిగ్గు చేటని బిజెపి నాయకులకు కార్యకర్తలకు కేసులు కొత్తేం కాదని ఇలాంటా సంఘటను పనరావృతం అయితే జరగబోయే పరినామాలకు పోలీసులే భాధ్యత వహించాలని హెచ్చరించారు. భేషరతుగా బిజెపి కార్యకర్తలను విడుదల చేయక పోతే బిఆర్ఎస్ నాయకులు పోటీసులు భారీ మూల్యం చెల్లించు కోవాల్సి వస్తుందని అన్నారు.



# వరంగల్ వార్త

## తిమ్మాపూర్ నుండి సీతంపేట వరకు రోడ్డు పనులు ప్రారంభం

**ఎల్కతుర్తి ప్రభాతవార్త ఫభ్రవరి 09:**
మండలంలోని తిమ్మాపూర్ నుండి సీతంపేట వరకు రోడ్డు పనులు ప్రారంభం కావడంతో ఎన్నో ఏండ్ల కల సాకారం అయ్యిందని గ్రామ సర్పంచ్ చిట్టి బాబు అన్నారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ



హన్మకోండ జిల్లాకు కూతవేటు దూరంలో ఉన్న ఎల్కతుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామం నుండి సీతంపేట వరకు నిర్మానం పనులు ప్రారంభంచినట్లు తెలిపారు. ఈ రోడ్డు పనులు రోడ్డు, భవణాల శాఖ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు, హుస్నాబాద్ శాషన సభ్యులు వొడితల సతీష్ బాబు, జడ్పిటిసి చైర్మన్ మారెపల్లి సుధీర్ కుమార్‌లకు మండల ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి మండల అద్యక్షుడు పోరెడ్డి రవిందర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీరాముల కృష్ణ మూర్తి, యూత్ అధ్యక్షులు వెల్తూరి గణేశ్, తోకల ఇంధ్రసేనా రెడ్డి, పసునూటి శ్రీనివాస్, వేల్పుల రమేశ్, అంకేశ్వరపు సాంబయ్య, మండ రమేశ్, విల్లాల కుమారస్వామి, వడ్లకొండ రాంబాబు, వడ్లకోండ రమేశ్, పప్పుల రాజెందర్, కమ్మగోని వీరయ్య గౌడ్, గాజుల రవి, గాజుల కొంరయ్య, గాజుల లచ్చయ్య, వెల్తూరి కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## నర్సక్కపల్లి పాఠశాలను పరిశీలించిన ఆర్ఐ

**నడికూడ,ప్రభాతవార్త:**
నడికూడ మండలం నర్సక్కపల్లి ప్రాథమిక పాఠశాలలో మద్యాహ్న భోజనానికి పంపిణీ చేసే రేషన్ బియ్యం నాణ్యత లేకుండా పురుగులు పట్టి పుచ్చు పట్టి ఉన్నాయనే ఆరోపణల మేరకు గురవారం నడికూడ ఆర్ఐ లావుడ్యా హేమా నాయక్ పాఠశాలను సందర్శించి బియ్యాన్ని పరిశీలించగా ఒక యాభై కిలోల బస్తా బూజు పట్టి ఉందని తెలిపారు. గోదాంలో వివరాలు తెలుసుకోగా మిస్టేక్‌లో ఈ బస్తా వచ్చినట్టుగా చెప్పారని బియ్యంలో తేడా ఉంటే వెంటనే గోందాంకు



రిటర్న్ పంపాలని వారు చెప్పినట్లు తెలిపారు. ఇలాంటివి మళ్ళీ పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని ఆర్ఐ తెలిపారు.

## అగ్ని ప్రమాదానికి గురైన ఇల్లును పరిశీలించిన ఆర్ఐ

**నడికూడ,ప్రభాతవార్త:**



నడికూడ మండల కేంద్రంలో అగ్ని ప్రమాదానికి గురైన యాదండ్ల పోచమ్మ అనే వృద్దురాలు ఇల్లును నడికూడ తహశీల్దార్ ఆదేశాల మేరకు ఆర్ఐ లావుడ్యా హేమా నాయక్ పరిశీలించారు. ముగ్గురి పంచుల సమక్షంలో విచారణ చేశారు.

వృద్దురాలి ఇల్లు పూర్తిగా కాలిపోయి అందులో ఉన్న 20 కిలోల బియ్యం,వంట సామాగ్రి కాలిపోయి అందాద 40 వేలు ఆస్థి నష్టం జరిగినట్లు ఆర్ఐ అంచనా వేశారు.

# ఉపాధ్యాయ సంక్షేమమే పీఆర్‌టీయు లక్ష్యం

**-జిల్లా అధ్యక్షులు కొల్ల మహిపాల్‌రెడ్డి**



**జనగామ టౌన్, ఫిబ్రవరి9 ప్రభాతవార్త :** ఉపాధ్యాయుల సంక్షేమమే పీఆర్‌టీయు లక్ష్యంమని జిల్లా అధ్యక్షులు కొల్ల మహిపాల్‌రెడ్డి అన్నారు. పీఆర్‌టీయు టీఎస్ సంఘ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని గురువారం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొల్ల మహిపాల రెడ్డి, నూకల ఎల్లారెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో కీ.శే.సామల యాదగిరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు మహిపాల్‌రెడ్డి చేతుల మీదుగా పీఆర్‌టీయు జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఉపాధ్యాయులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ యాభై ఏళ్లగా ఉపాధ్యాయుల సంక్షేమమే పీఆర్‌టీయు లక్ష్యం అని, దాని సాధనకోసం అనేక జీవోలను తెచ్చిందన్నారు. ప్రస్తుతం ఉపాధ్యాయులు అనుభవిస్తున్న ప్రతీ సౌకర్యం వెనుక పీఆర్‌టీయు కృషి ఉందన్నారు. అదేవిధంగా జిల్లా ప్రధాన కార్యదర్శి నూకల ఎల్లారెడ్డి మాట్లాడుతూ పీఆర్‌టీయు సంఘం పటిష్టంగా ఉంటేనే ఉపాధ్యాయులు సంతృప్తిగా పనిచేసే అవకాశం ఉందని, పీఆర్‌టీయు కృషి తోనే హరీష్‌రావు అసెంబ్లీలో కొత్త ఈహెచ్ఎస్ పథకాన్ని ఉద్యోగుల ఒకశాతం చందాతో అమలు చేస్తున్నట్లు తెలియచేశారు. అనంతరం జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, జిల్లా, రాష్ట్ర బాధ్యులతో కలిసి విశ్రాంత ఉపాధ్యాయులు నల్లారి విష్ణువర్ధన్‌రెడ్డి, వి.విజయ్‌కుమార్, కె.నర్సింగరావు, డి.విద్యాసాగర్, దాసరం బాలయ్య, ఎల్.నర్సింహారెడ్డిలకు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు ఐ.వెంకట్‌రెడ్డి, పి.యాదగిరి, జి.కేశవరావు, పి.అంజిరెడ్డి, పుల్లారెడ్డి, ఎం.రమేష్, పి.సోమరాజు, నర్సింహారెడ్డి, గణేష్, సత్తయ్య, రవీందర్‌రెడ్డి, వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్‌రెడ్డిపై మంత్రి ఎర్రబెల్లి విమర్శలు చేయడం సరికాదు



**స్టేషన్‌ఘన్‌పూర్, ఫిబ్రవరి9 ప్రభాతవార్త :** టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డిని రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు విమర్శలు చేయడం సిగ్గుచేటని కాంగ్రెస్‌పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కొలిపాక సతీష్ విమర్శించారు. గురువారం ఆయన మాటా ్లడుతూ మంత్రి దయాకర్‌రావు టీడీపీలో ఉన్నప్పుడు బీఆర్ఎస్‌పార్టీని మగతనం లేని పార్టీ అని విమర్శలు చేసి అదేపార్టీలో చేరి ఇప్పుడు రేవంత్‌రెడ్డిపై విమర్శలు చేయడం సరియైన పద్ధతి కాదన్నారు. రేవంత్‌రెడ్డి టీపీసీసీ పదవి చేపట్టాక రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ మరింత బలపడిందన్నారు. అదేవిధంగా హాత్ సే హాత్ జోడో యాత్ర ద్వారా ప్రజాదరణ పొందుతుంటే అది చూసి ఓర్వలేని మంత్రి భయంతో రేవంత్‌రెడ్డిపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని బీఆర్ఎస్ నాయకులకు భయం పట్టుకుందని ఎద్దేవా చేశారు. ఎర్రబెల్లి దయాకర్‌రావు గతంలో టీడీపీలో ఉండి తెరాసకు కోవర్టుగా పనిచేసి నేడు బీఆర్ఎస్‌పార్టీలో ఉండి బీజేపీ పార్టీకి కోవర్టుగా పనిచేస్తున్నారని అందుకే మంత్రి తన తమ్ముడిని బీజేపీలోకి పంపించడం జరిగిందని ఆరోపించారు. కార్యక్రమంలో చల్లా తిరుపతి, కోరుకొప్పుల మధు, కోల శ్రీనివాస్, జంపాల శ్రీనివాస్, మామిండ్ల శ్రీనివాస్, భూక్య అరుణ్, రాజేష్‌రెడ్డి, శివ, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# దేశానికే ఆదర్శంగా నిల్వనున్న కంటివెలుగు



**చిల్పూర్, ఫిబ్రవరి9 ప్రభాతవార్త :** దేశానికే ఆదర్శంగా నిల్వనున్న కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రజలు అందరు సద్వినియోగం చేసుకోవాలని జడ్పీచైర్మన్, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు పాగాల సం పత్‌రెడ్డి అన్నారు. మండలంలోని చిన్న పెండ్యాల గ్రామపంచాయతీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెండవ విడత కంటివెలుగు కార్యక్రమాన్ని గురువారం జడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు లింగారెడ్డి, ఎంపీటీసీ ఉమా సమ్మయ్య, మండల రైతు కోఆర్డినేటర్ జనగాం యాదగిరి, ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి, విమల, ఎంపీవో మధుసూదన్, పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజమౌళి, క్యాంప్ ఇన్‌చార్జి డాక్టర్ మౌనిక, పార్టీ నాయకులు ఇల్లందుల సుదర్శన్, సంపత్, దామోదర్, ఇతర ప్రజాప్రతినిధులు, వార్డుసభ్యులు, ప్రభుత్వ అధికారులు, వైద్యసిబ్బంది, ఆశా వర్కర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## టాలెంట్ టెస్ట్‌లో జిల్లాప్రథమ బహుమతి పొందిన మోడల్‌స్కూల్ విద్యార్థిని



**బచ్చన్నపేట, ఫిబ్రవరి9 ప్రభాతవార్త :** టాలెంట్ టెస్ట్‌లో జిల్లా ప్రథమ బహుమతి పొందిన బచ్చన్నపేట మోడల్‌స్కూల్ విద్యార్థిని వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన టాలెంట్ టెస్ట్‌లో బచ్చన్నపేట మోడల్‌స్కూల్ విద్యార్థిని బుసరాజు ప్రేమ జిల్లాస్థాయిలో ప్రథమస్థానంలో నిలిచిందిమీసందర్భంగా విద్యార్థిని బుసరాజు ప్రేమకు వందేమాతరం ఫౌండేషన్ వారు ప్రోత్సాహకంగా రూ.6వేల విలువగల సైకిల్‌ను అందచేశారని పాఠశాల ప్రిన్సిపాల్ కె.కృష్ణవేణి తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫౌండేషన్ వారు విద్యార్థులకు టాలెంట్ టెస్ట్‌లు నిర్వహించడం కార్యక్రమం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ గుగ్గిళ్ల రవికుమార్, బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బల్క్ మిల్క్‌కూలింగ్ యూనిట్ అధ్యక్షుడుగా పుర్మ జోగారెడ్డి



**బచ్చన్నపేట, ఫిబ్రవరి9 ప్రభాతవార్త :** 56గ్రామాల బల్క్‌మిల్క్ కూలింగ్‌యూనిట్ నూతన అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నికైన పుర్మజోగారెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. మండలకేంద్రంలోని బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్‌లో ముఖ్య అతిథులుగా డిడి.ధన్‌రాజ్, జిల్లాచైర్మన్ సోమారెడ్డి ఆధ్వర్యంలో 56గ్రామాల బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్ అధ్యక్షుడుగా పుర్మ జోగారెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు వడ్డెపల్లి భాస్కర్‌రెడ్డి, పరదే సత్తయ్య, ఎడబోయిన రవీందర్‌రెడ్డి, ముచ్చనపల్లి మల్లేశం, గడిపె ఎల్లయ్య, పల్లపు రామకృష్ణ, పిట్టల శ్రీహరి, ఎలికట్ల శ్రీనివాస్, సూపర్‌వైజర్లు శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జనగామ వార్త



## పుట్టినరోజు సందర్భంగా ఆశీర్వదించిన మంత్రి



**కొడకండ్ల, ఫిబ్రవరి9 ప్రభాతవార్త :** మండలకేంద్రానికిచెందిన తెలంగాణ ఉద్యమకారుడు, గ్రామపంచాయతీ మూడవ వార్డుసభ్యులు షన్నాకుమార్తె కోరిక మేరకు హైదరాబాద్ మినిస్టర్ క్వార్టర్స్‌లో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును వారు మర్యాద పూర్వకంగా కలుసుకుని తన కుమార్తె హబీబున్నిస పుట్టిన రోజు సందర్భంగా మంత్రి దయాకర్‌రావుచే ఆశీర్వచనాలు తీసుకున్నారు. ఈసందర్భంగా మంత్రి బాలికకు జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు.

## చక్రధర్‌పై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలి



**పాలకుర్తి, ఫిబ్రవరి9 ప్రభాతవార్త :** ఆత్మహత్యలు చేసుకున్న కౌలురైతు కుటుంబాలకు ఆర్థికసహాయం చేస్తున్న చక్రధర్ గౌడ్‌పై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని గౌడ జనహక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శిలు పోశాల వెంకన్న, మొలుగూరి యాకయ్య అన్నారు. గురువారం మండలకేంద్రంలో వారు మాట్లాడుతూ ఆత్మహత్యలు చేసుకున్న కౌలురైతు కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి లక్ష చొప్పున వంద కుటుంబాలకు ఆర్థికసాయం అందచేశారని, అంతేగాకుండా మరో ఐదువందల మంది ఆత్మహత్య చేసుకున్న కౌలురైతు కుటుంబాలకు ఆర్థికసాయం చేయడానికి సిద్దంగా ఉన్నారని తెలిపారు. సిద్దిపేటలో రాజకీయంగా ఎదుగుదలకు ఓర్వలేక అక్కసుతో తప్పుడు కేసులు బనాయించి అరెస్టు చేయడం తగదన్నారు. తక్షణమే చక్రధర్‌ను విడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు వెంకన్న, వెంకటేశ్వర్లు, సత్తయ్య, ప్రభాకర్, మహేశ్, రమేష్, పరుశరాములు, నర్సింగం తదితరులు పాల్గొన్నారు.

## జాతర విజయవంతానికి సమన్వయంతో పనిచేయాలి

**పాలకుర్తి, ఫిబ్రవరి9 ప్రభాతవార్త :** ఈనెల 12నుంచి 22వరకు పాలకుర్తిలోని శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో జరిగే జాతర విజయవంతానికి సమన్వయంతో అందరు పనిచేయాలని డీపీవో వసంత అన్నారు. గురువారం మండలకేంద్రంలో జాతర నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 12నుంచి 22వరకు జరుగు శ్రీ చండికా అమ్మవారి ప్రతిష్ట మహాశివరానరతి జాతరలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు. సమీక్ష సమావేశంలో ఆర్డీవో కృష్ణవేణి, ఏసీపీ శ్రీనివాసరావు, ఎంపీపీ నల్లనాగిరెడ్డి, జడ్పీటీసీ పి.శ్రీనివాసరావు, ఆలయచైర్మన్ రామచంద్రయ్యశర్మ, జడ్పీ కోఆప్షన్ సభ్యులు ఎండి.మదార్, సర్పంచ్ వి.యాకాంతరావు, ఈవో రజనీకుమారి, సీఐ విశ్వేశ్వర్, పార్టీ మండల అధ్యక్షుడు నవీన్‌కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.




## శ్రీధర్‌బాబుకు కృతజ్ఞతలు తెలిపిన మున్నూరు కాపు సంఘం నాయకులు

కాటారం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

ఏఐసిసి కార్యదర్శి, మాజీమంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్‌బాబుకు మున్నూరు కాపు సంఘం కాటారం మండల మాజీ అధ్యక్షులు కొట్టె శ్రీశైలం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..మున్నూరు కాపుల ఆత్మగౌరవ భవనాన్ని నిర్మించాలని అసెంబ్లీలో మున్నూరు కాపు కులస్తుల కోసం గళం వినిపించిన శ్రీధర్‌బాబు వారు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ప్రకటించారు. రాష్ట్రంలో అత్యధిక సంఖ్యలో ఉన్న మున్నూరు కాపులకు ఫైనాన్స్ కార్పోరేషన్‌ను ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని అన్నారు. మున్నూరు కాపు భవన నిర్మాణానికి స్థలం కేటాయించడంతో పాటు ప్రతి జిల్లాలో మున్నూరు కాపు విద్యార్థులకు సరైన వసతులు కల్పించాలని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు కోరినట్లు తెలిపారు. ఈసందర్భంగా మున్నూరు కాపు కులస్థుల కోసం అసెంబ్లీలో



శ్రీధర్‌బాబు గళం విప్పడంతో మున్నూరు కాపు సంఘం కాటారం మండల మాజీ అధ్యక్షుడు కొట్టె శ్రీశైలంతో పాటు మున్నూరు కాపు సభ్యులు కొట్టె శ్రీహరి, చీమల సందీప్, కొట్టె ప్రభాకర్, చీమల రాజు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## మర్డర్ కేసులో నిందితుడికి జీవిత ఖైదీ విధించిన జిల్లా మెజిస్ట్రేట్

రేగొండ, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త

మండలంలోని గత జూలై 2018 సంవత్సరంలో నిందితుడు గాలి ప్రవీణ్ కుమార్, దుడ్డి ఏసోబు అనే వ్యక్తిని సెంట్రింగ్ పరాట చెక్క రన్నర్‌తో తలపై కొట్టి మర్డర్ చేయడం జరిగిందని ఈ సంఘటన వివరాలోకి వెళితే తన అక్కతో అక్రమ సంబంధం పెట్టుకున్నాడని నిందితుడు అయిన గాలి ప్రవీణ్ కుమార్ అనే వ్యక్తి దుడ్డి ఏసోబు అనే వ్యక్తిని చంపడం జరిగింది. వీరంతా అయిన గాలి ప్రవీణ్ కుమార్ అనే వ్యక్తి దుడ్డి ఏ సోబు అనే వ్యక్తిని చంపడం జరిగింది. వీరంతా ప్రకాశం జిల్లా ఒంగోలు మండలం త్రోవగుంట గ్రామానికి చెందినవారు. గుట్ట కింది రావులపల్లి గ్రామ సమీపంలోని పాండవుల గుట్ట వద్ద సబ్‌స్టేషన్ నిర్మాణం కోసం సెంట్రింగ్ పని చేయడం కోసం వచ్చారు. తనతోపాటు పని చేయడానికి వచ్చినవటువంటి తన బంధువైనటువంటి బత్తిని దనియాల్ అనే వ్యక్తి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగింది, అప్పుడు విధులు నిర్వహిస్తున్న ఎస్సై



ఎన్. సధాకర్ కేసు నమోదు చేయగా చిట్యాల సిఐ ఎస్. శ్రీనివాస్ ఇన్వెస్టిగేషన్ చేసి కోర్టు నందు చార్జ్ షీట్ దాఖలు చేయడం జరిగింది. ఈ కేసును వాదించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి. శివరాజ్ కేసు తీర్పు ఇచ్చినవటువంటి ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ స్టేషన్ కోర్టు జడ్జ్ పి. నారాయణ బాబు సాక్షులతో కోర్టు నందు హాజరు పరిచినటువంటి కోర్టు కానిస్టేబుళ్లు సిహెచ్ జ్యోతి కోర్టు డ్యూటీ ఆఫీసర్ (సిడిఓ) రేగొండ, పోలీస్ స్టేషన్ పరిదిలో ఇట్టి కేసులో కోర్టు నందు విచారణ సరిగ్గా జరగడానికి, సాక్షులను సమయానికి కోర్టులో హాజరు పరిచే విషయంలో మరియు సాక్షులను సాక్ష్యం చేప్పేలా చేసినటువంటి చిట్యాల పులి వెంకట్, రేడొండ ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డిని ఉన్నాతధికారులు అభినందించడం జరిగినది. ఇట్టి కేసు నందు నిందుతుడు కోర్టుకు హాజరు కాకపోగా ఇతనిపై కోర్టు వారు అందించిన వారంట్ చేయగా నిందుతుడిని రేగొండ ఎస్సై శ్రీకాంత్ రెడ్డి హోంగార్డు తిరుపతి ప్రకాశం ఒంగోలు మండలంలోని త్రోవగుంటకి వెళ్లి నిందుడిని అరెస్టు చేసి తీసుకువచ్చి కోర్టు ముందు హాజరుపరచగా ఇతనికి జ్యూడిషియల్ కస్టడీలోకి తీసుకొని విచారించగా మెజిస్ట్రేట్ నిందితుడికి జీవిత ఖైదు విధించడం జరిగిందని ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఈ మర్డర్ కేసును చేజించిన సిఐ పులి వెంకట్‌ను రేగొండ ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డిని మేజిస్ట్రేట్ అభినందించడం జరిగింది.

## పారిశుద్ధ్య పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలలు తప్పవు

**-యంపిఓ విక్రమ్ కుమార్**

మల్హర్‌రావు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త



పారిశుద్ధ్య పనుల్లో పంచాయతీ కార్యదర్శులు, పంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని మండల పంచాయతీ అధికారి విక్రమ్ కుమార్ హెచ్చరించారు. గురువారం మండలంలోని వల్లెంకుంట గ్రామంలో పంచాయతీ కార్యదర్శి నరేష్ ఆధ్వర్యంలో చేపట్టిన పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. గ్రామంలో నర్సరీ, డంపింగ్ యార్డ్, స్మశాన వాటిక సేగ్రిగేషన్ షెడన, ఎవెన్యూ ప్లాంటేషన్, జిపి రికార్డులు, అంగన్‌వాడీ కేంద్రాలను, ప్రభుత్వ పాఠశాలలను, పశు వైద్యశాలను. ఆరోగ్య ఉపకేంద్రం, మంచినీటి వాటర్ ట్యాంకులను విస్తృతంగా పర్యవేక్షించారు. జిపి సిబ్బంది సమయ పాలన పాటిస్తూ ఇంటింటా తిరుగుతూ తడి,పొడి చెత్తను సెగ్రిగేషన్ చేసి ఎరువుగా తయారు చేసి విక్రయించడం ద్వారా జిపి వనరులను పెంచాలని సూచించారు. ఈకార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ వారి సహకరంతో కేజిబీవీ హాస్టల్‌కి కుర్చీల బహుకరణ

పలిమెలఫిబ్రవరి 9, ప్రభాతవార్త



మండలంలోని పంకెన గ్రామంలో ఉన్న కేజిబివి హాస్టల్‌కి ఎంపిపి బుచ్చక్క స్థానిక సర్పంచ్ బొచ్చు శ్రీనివాస్ వారి సహకరంతో భూపాలపల్లి లయన్స్ క్లబ్ వారు సామాజిక సేవలో భాగంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో డిటిఎస్ జిల్లా బాధ్యులు మధుకర్ ఢిటిఎఫ్ అధ్యక్షుడు మహాదేవపూర్ సారంగపాణి, డిటిఎఫ్ పాటిమెల మండల అధ్యక్షులు సంపత్ ఈ కార్యక్రమంలో మధుకర్ మాట్లాడుతూ కేజిబివి లో పదవ తరగతిలో 10/10 జిపిఎ మార్కులు సాధించిన విద్యార్థులకు 5 వేలు నగదు అందజేస్తామని ప్రకటించారు. ఎంపిపి బుచ్చక్క మాట్లాడుతూ స్కూల్‌కి సీసీ రోడ్డు వేస్తామని హామీ ఇచ్చారు.

## ఆలయ పునర్నిర్మాణానికి విరాళం అందజేత

కాటారం, ఫిబ్రవరి 09 ప్రభాతవార్త

కాటారం మండల కేంద్రమైన గారెపల్లిలో గల భక్తాంజనేయ స్వామి ఆలయ పునర్నిర్మానానికి రామిల్లరాజమ్మ-మల్లయ్య దంపతులు రూ. 10,016ల నగదును విరాళంగా ఆలయ పున్నిర్మాణ కమిటీ బాధ్యులకు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా వారిని శాలువతో ఘనంగా సన్మానించారు. కొట్టె శ్రీహరి చీమల రాజు, పసుల రామచంద్రం, బుర్ర లక్ష్మణ్‌గౌడ్, తోట వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.



## గిరిజన బాలికల పాఠశాలను ఆకస్మిక తనీఖీ చేసిన ఎంపిపి

కాటారం, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త



కాటారం గిరిజిన గురుకుల బాలికల హాస్టల్‌ను గురువారం ఎంపిపి పంతకాని సమ్మయ్య ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిసి స్పాల్ లలిత దేవితో సమస్యలపై చర్చించినట్లు తెలిపారు. మెను పరిశీలించి, విద్యార్థుల సమస్యలు అడిగి పరిష్కరించాలని అధికారులను కోరనున్నట్లు తెలిపారు. ఎంపిపి సమ్మయ్యతో పాటు ఎంపిటిసి జాడి మహేశ్వరి ఉన్నారు.

## ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

**-చల్లానారాయణరెడ్డి గారు**

కాటారం, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త



కాటారం మండంలోని గూడురు గ్రామ పంచాయితీ పరిధిలో గల భారత రాష్ట్ర సమితి గ్రామ కమిటీ యూత్ అధ్యక్షులు గోమాసా విక్రమ్ భార్య పై చదువుల అవసర నిమిత్తం ఆర్థిక సహాయం చేశారు. కార్యకర్తకు సమస్య వస్తే నేనున్నా అని ముందు ఉండి ప్రతి కార్యకర్తకు కంటికి రెప్పలా కాపాడుకుంటాం అని భారత రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకులు కటారం పిఏసిఎస్ చైర్మన్ చల్లా నారాయణ రెడ్డి తెలిపారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ

మొగుళ్ళపల్లి ఫిబ్రవరి 09, ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన దొమ్మటి కొమురమ్మ మృతి చెందగా స్థానిక ఎంపిటిసి ఎర్రబెల్లి వనిత పన్నం చందర్‌రావు గురువారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేసారు. వారి వెంట వార్డ్ సభ్యులు శ్రీనివాస్ సాంబయ్య సదయ్య, భద్రయ్య రాజయ్య, విజయ్ కుమార్ తదుతరులు పాల్గొన్నారు.

## రేగావిష్ణు ట్రస్ట్ వాలీబాల్‌కిట్ల పంపిణీ

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 09:

ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశాలమేరకు మణుగూరు మున్సిపాలిటీలోని పూలమార్కెట్ ఏరియా, రాయిగూడెం ప్రాంతాల యువతకు గురువారం రేగావిష్ణు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌పార్టీ నాయకులు వాలీబాల్‌కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌పార్టీ పట్టణ అధ్యక్షులు అడపా అప్పారావు, తాళ్లపల్లి యాదగిరిగౌడ్, వేముల లక్ష్మయ్య, బోశెట్టి రవిప్రసాద్, గుర్రం సృజన్, డేగల సంపత్, సోందె ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పిఆర్‌టియుటిఎస్ ఆవిర్భావ దినోత్సవం

**-సామాల యాదగిరి స్ఫూర్తితో పని చేయాలి**

**-పిఆర్‌టియుటి ఎస్ మండల అధ్యక్షులు హకిమ్**

*టేకుమట్ల, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త*

పిఆర్‌టియుటిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు సామాల యాదగిరి స్ఫూర్తితో ప్రతి ఒక్కరు పని చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల కేంద్రంలో పిఆర్‌టియుటిఎస్ ఆవిర్భా వేడుకలు పిఆర్‌టియుటిఎస్ మండల అధ్యక్షులు ఎండి హకీమ్ ఘనంగా నిర్వహించారు. గురువారం టేకుమట్ల మండలంలోని రామకృష్ణాపూర్ (టి) గ్రామంలోని ఎమ్మార్సీ భవనం ఆవరణలో పీఆర్టియూ టిఎస్ ఆవిర్భావ దినో త ్సవ పతాక ఆవిష్కరణ కార్యక్రమం మండల అధ్యక్షులు ఎండి హకీమ్, ప్రధాన కార్యదర్శి పప్పుల సునీల్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియుటిఎస్ మండల



అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర జిల్లా, మండల కార్యవర్గ సభ్యులు, సంఘ శ్రేయోభిలాషులు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు అందరూ సామాల యాదగిరి ఫోటోకు పూలమాలలతో సత్కరించారు. తదానంతరం అధ్యక్షులు పిఆర్టీయు టిఎస్‌పిఆర్‌టియు టిఎస్ పతాక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా పిఆర్‌టియుటిఎస్ మండల అధ్యక్షులు ఎండి హాకిమ్ మాట్లాడుతూ సామాల యాదగిరి పిఆర్‌పియు టిఎస్ సంఘం స్థాపన చేసి నేటికి 51 సంవత ్సరాలు పూర్తి చేస్తుందని. సంఘం ఏర్పాటుకు దారి తీసిన పరిస్థితులను సంఘ స్థాపన కోసం అతను చేసిన కృషిని తెలియజేస్తూ ఉపాధ్యాయ లోకమంతా వారికి ఎంతో రుణపడి ఉన్నామని తెలియజేసినారు. ఉపాధ్యాయ సంఘాలలో అతిపెద్ద సంఘం పిఆర్టీయు అని, దానికి గల కారణం క్రమశిక్షణ కలిగిన సభ్యులు ఉండడమే అన్నారు. పిఆర్‌టియుటిఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా స్వీట్ల పంపకంతో సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు టిఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మియాపురం జగన్నాథం, రాష్ట్ర ఉపాధ్యక్షులు తోట మహేందర్, జిల్లా ఉపాధ్యక్షులు మేకల సదయ్య, మండల అసోసియేట్ అధ్యక్షులు సోమిడి స్వామి మండల కార్యదర్శిగౌడ్ సంతోష్, పిఆర్‌టియుటిఎస్ సీనియర్ సంఘ సభ్యులు చేపురి శ్రీరామ రావు, రవీందర్, అనిల్, శంకరయ్య, నరేష్, ముత్యంరెడ్డి, మోజ్, వెంకటేశ్వర్లు, అశోక్, మహిళా ఉపాధ్యాయులు పంకజ, పల్లవి, ఎమ్మార్సీ స్టాప్ అనిల్, రాములు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాట్స్ సాధించే వరకు పోరాటం ఆగదు

**జర్నలిస్టుల దీక్షలకు పలువురి మద్దతు**

**8వ రోజుకు చేరిన జర్నలిస్టుల దీక్షలు**

*భూపాలపల్లి, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త*


తమ న్యాయమైన హక్కును సాధించే వరకు, ప్లాట్స్ వచ్చే వరకు పోరాటం కొనసాగిస్తామని భూపాలపల్లి జర్నలిస్టులు వెల్లడించారు. మాకు ఇచ్చిన ఇళ్ల స్థలాలు మాకే కావాలని కోరుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జర్నలిస్టులు చేపట్టిన నిరాహార దీక్షలు 8వ రోజుకు చేరాయి. 8వ రోజు దీక్ష శిభిరంను గురువారం సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, మహబూబాబాద్, భూపాలపల్లి వరంగల్, హన్మకొండ, జనగామ, ములుగు జిల్లా కార్యదర్శులు బి విజయసారధి, కొరిమి రాజ్‌కుమార్, మేకల రవి, సిహెచ్ రాజారెడ్డి, కర్ర బిక్షపతి, తోట మల్లిఖార్జునరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు కొరిమి సుగుణ, మోటపలుకుల రమేష్, క్యాతరాజు సతీష్, సోత్కు ప్రవీణ్, కుడుదుల వెంకటేష్ తదితరులు సందర్శించి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం కేసీఆర్ సర్కార్ జర్నలిస్టుల సంఘంలో విభాదాలు సృష్టించి మరో సంఘంను ఏర్పాటు చేసి కలం



కార్మికుల మద్య కుట్రలను పెంచి పోషించిందని ఆరోపించారు. ఐక్యతగా ఉండే సంఘంలో సైతం కేసిఆర్ చిచ్చుపెట్టి విభేదాలను సృష్టించి తమ పబ్బం గడుపుకుంటున్నారని ఆరోపించారు. ఎటువంటి వేతనాలు లేకుండా సమాజం కోసం పని చేస్తున్న జర్నలిస్టులకు ఇచ్చిన ఇండ్ల స్థలాలను తిరిగి తీసుకోవటం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో భూపాలపల్లి మండల విలేకరులకు ఇండ్ల స్థలాలను కేటాయించగా స్వరాష్ట్రంలో అధికారంలో కొనసాగుతున్న టిఆర్ఎస్ ప్రభుత్వం అట్టి స్థలాలను లాక్కోవాలని చూడటం పట్ల తీవ్రంగా ఖండించారు. భూపాలపల్లి మండలంగా కొనసాగిన సమయంలో 2013లో ప్రభుత్వం జర్నలిస్టులకు ఇంటి స్థలాలను అప్పటి తహసీల్దార్ కేటాయించటం జరిగిందని వెల్లడించారు. జిల్లా ఏర్పాటు అనంతరం కలెక్టర్ కార్యాలయం నిర్మాణం చేపట్టగా ఇతర నిర్మాణాల కోసం జర్నలిస్టుల పట్టాలను కలెక్టర్ రద్దు చేయటం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఎటువంటి వేతనాలు లేకుండా ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తున్న కలం కార్మికులకు సంబందించిన పట్టాలను రద్దు చేయటం సరికాదని అన్నారు. నిభందనల ప్రకారం జర్నలిస్టులకు పట్టాలు ఇవ్వగా, కొంత మంది నిర్మాణాలు చేపట్టిన క్రమంలో తిరిగి స్వాధీనం చేసుకోవాలని అధికారులు, టిఆర్ఎస్ ప్రతినిధులు కుమ్మక్కు అయి ప్రయత్నాలు చేయటం సరికాదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంకు చిత్తశుద్ది ఉంటే నిరంతరం ప్రజల సమస్యల కోసం శ్రమిస్తున్న కలం కార్మికులకు ప్లాట్లు ఇవ్వటంతో పాటు ఇండ్లు నిర్మించుకోవటం కోసం నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల పట్టాలను తిరిగి కొనసాగించాలని లేని పక్షంలో జర్నలిస్టులు చేపట్టే నిరసన ఆందోళన కార్యక్రమాలకు మద్దతుగా ఉంటామని వారు ప్రకటించారు. ఆర్థికంగా వెనకబడిన జర్నలిస్టులకు ప్రభుత్వం తరపున చేయూత అందించాల్సి ఉండగా అందుకు విరుద్దంగా ఇచ్చిన ప్లాట్లను వెనక్కుతీసుకోవాలని కలెక్టర్ నిర్ణయం తీసుకోవటం సరికాదని, అట్టి నిర్ణయంను పరిశీలన చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రికి ప్రత్యేక బస్సులు

*భూపాలపల్లి, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త*



మహాశివరాత్రి పర్వదినంను పురస్కరించుకొని కాళేశ్వరంకు ప్రత్యేక బస్సులను నడిపించటం జరుగుతుందని భూపాలపల్లి డిపో మేనేజర్ ప్రతిమారెడ్డి తెలిపారు. మహాశివరాత్రి సందర్భంగా కాళేశ్వరం ఆలయంకు వచ్చే భక్తుల కోసం హన్మకొండ బస్ డిపో నుండి 20, భూపాలపల్లి డిపో నుండి 10 బస్ సర్వీస్‌లను నడిపించటం జరుగుతుందని, ఆర్టీసీ అందజేస్తున్న సేవలను ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మున్సిపల్ కార్మికులకు ఏప్రిల్ నుంచి పెరిగిన వేతనాలు అమలు

**-మణుగూరు మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ**

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 09:*

మణుగూరు మున్సిపల్ కార్మికులకు ఏప్రిల్ నెల నుంచి జీవో ప్రకారం పెరిగిన వేతనాల అమలుకు జిల్లా కలెక్టర్ అనుదీప్ ఆదేశాలు జారీచేసినట్లు మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ తెలిపారు. ఆయన గురువారం విలేకరులతో మాట్లాడారు. మణుగూరు మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులు జీవో ప్రకారం పెరిగిన వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ నాలుగు రోజుల నుంచి చేస్తున్న నిరవధికసమ్మె విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాన్నారు.

# జయశంకర్ వార్త



భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## ప్రజా సమస్యల పరిష్కారంకు పాదయాత్ర

**విభజన హామీలను విస్మరించిన కేంద్రం**

**సీపీఐ రాష్ట్ర నాయకులు శ్రీనివాసరావు**

*భూపాలపల్లి, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త*



కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విభజన చట్టాలను విస్మరించిందని, ప్రజా సమస్యల పరిష్కారంకు పాదయాత్ర నిర్వహించట జరుగుతుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు వెల్లడించారు. గురువారం భూపాలపల్లి పట్టణంలోని కోమురయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బయ్యారం ఉక్కు ప్యాక్టరీ, కాజీపేట కోచ్ ప్యాక్టరీ, ములుగు గిరిజన విశ్వవిద్యాలయం వంటి విభజన హామీలను ఏ ఒక్కటి అమలు చేయకుండా జాప్యం చేస్తూ తెలంగాణ ప్రజలను మోసం చేస్తుందని ఆరోపించారు. జిల్లా సమగ్రాభివృద్ధి కోసం మార్చి 17 నుండి ఎప్రిల్ 17 వరకు సుమారు 30 రోజుల పాటు సీపీఐ మహాపాదయాత్ర నిర్వహించటం జరుగుతుందన్నారు. సమగ్ర అభివృద్దిలో భాగంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో పారిశ్రామికాభివృద్ధి కోసం పోరాట కార్యక్రమంను చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రజా సంక్షేమ లక్ష్యంగా ఇచ్చిన హామీలను అమలుకై ప్రజలను సమీకరించి సుమారు 700 కిలో మీటర్ల పాదయాత్ర నిర్వహించటం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆరు మహాసభలను నిర్వహించి ప్రజలను సన్నద్ధం చేయటం జరుగుతుందని వెల్లడించారు. మహబూబాబాద్, భూపాలపల్లి వరంగల్, హన్మకొండ, జనగామ, ములుగు జిల్లా కార్యదర్శులు బి విజయసారధి, కొరిమి రాజ్‌కుమార్, మేకల రవి, సిహెచ్ రాజారెడ్డి, కర్ర బిక్షపతి, తోట మల్లిఖార్జునరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు కొరిమి సుగుణ, మోటపలుకుల రమేష్, క్యాతరాజు సతీష్, సోత్కు ప్రవీణ్, కుడుదుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టాలు ఇచ్చే వరకు పోరాటం

*భూపాలపల్లి, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త*



గుడిసె వాసులకు పట్టాలు ఇచ్చే వరకు పోరాటం కొనసాగుతుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ప్రకటించారు. గురువారం పట్టణంలో సీపీఐ ఆద్వర్యంలో గుడిసెలు వేసుకున్న ప్రదేశంను పరిశీలన చేసిన అనంతరం గుడిసె వాసులను ఉద్దేశించి మాట్లాడారు. నిండు అసెంబ్లీ సాక్షిగా జీవో నెంబర్ 58 ప్రకారం పేదలకు భూములను పంచి ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షలను అందజేస్తామని హామీ ఇవ్వటం జరిగిందని అన్నారు. అసెంబ్లీలో చేసిన ప్రకటన మేరకు గుడిసెలు వేసుకున్న ప్రతి ఒక్కరికి పట్టాలు ఇచ్చి ఇంటి నిర్మాణంకు నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇంత వరకు డబుల్ బెడ్ రూంలు నిర్మించి పేదలకు అందజేయకపోవటం వలన జిల్లా వ్యాప్తంగా భూపోరాటాలు చేయటం జరుగుతుందని అన్నారు. గత కొన్ని రోజులుగా గుడిసె వాసులు భూపోరాటం చేస్తున్నారని, అధికార యంత్రాంగం స్పందించి పట్టాలు ఇవ్వాలని లేని పక్షంలో ఆందోళన, పోరాట కార్యక్రమంను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్, భూపాలపల్లి వరంగల్, హన్మకొండ, జనగామ, ములుగు జిల్లా కార్యదర్శులు బి విజయసారధి, కొరిమి రాజ్‌కుమార్, మేకల రవి, సిహెచ్ రాజారెడ్డి, కర్ర బిక్షపతి, తోట మల్లిఖార్జునరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు కొరిమి సుగుణ, మోటపలుకుల రమేష్, క్యాతరాజు సతీష్, సోత్కు ప్రవీణ్, కుడుదుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## టిపీఆర్‌టియు ఆవిర్భావ దినోత్సవం

కురవి,ఫిబ్రవరి09,(ప్రభాతవార్త): మండలకేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో టీపీఆర్‌టియు ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం గణంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం మండల అధ్యక్షుడు సూరం భాస్కర్ మాట్లాడుతూ.. పీఆర్‌టియు ఆవిర్భవించి 51సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా సంఘం జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, మధుసూదన్‌రెడ్డి, భాస్కర్, శివప్రసాద్, విజయ్, బాబురావు, దేవేందర్,అనిత పలువురు పీఆర్‌టియు నాయకులు పాల్గొన్నారు.

## కంపోస్టు ఎరువుతో పంచాయతీకి ఆదాయం

చుంచుపల్లి, ఫిబ్రవరి 9 - ప్రభాతవార్త: ఇంటింటి నుంచి సేకరించిన చెత్తను డంపింగ్ షెడ్డుకు తరలించి అక్కడ తరలించి తడి, పొడి చెత్తలను వేరు చేసి తయారు చేసిన కంపోస్టు ఎరువుతో పంచాయతీకి ఆదాయం లభిస్తుందని సర్పంచ్ ఆంగోత్ మోతి అన్నారు. మండలంలోని త్రీ ఇంక్లైన్ పంచాయతీలో కలెక్టర్ ఆదేశానుసారం ప్రతీ రోజు ఇంటింటికి తిరిగి సేకరించిన చెత్తను డంపింగ్ షెడ్డుకు తరలించి అక్కడ తడి, పొడి చెత్తలను వేరుచేసి తడి చెత్త ద్వారా వర్మీ కంపోస్టును సంప్రదాయ పద్ధతిలో తయారు చేసినట్లు చెప్పారు. ఈ ఎరువును గ్రామ రైతులకు, ప్రజలకు విక్రయించడం జరిగిందన్నారు. మొత్తం 50 కేజీల వరకు ఎరువును సర్పంచ్ ఆంగోత్ మోతి, గ్రామ ఉప సర్పంచ్ గుళ్ల ఈశ్వరరావు, వార్డు సభ్యుడు భూక్యా హీరాలాల్ అధ్యక్షతన వీటిని విక్రయించినట్లు తెలిపారు. ఇప్పటి వరకు సుమారు 600 కేజీల వర్మీకంపోస్టును రైతులకు విక్రయించినట్లు చెప్పారు.

## ఈ నెల 11 నుంచి టీసీసీ పరీక్షలు

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 9 - ప్రభాతవార్త: టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు (టీసీసీ)కు సంబంధించిన లోయర్, హయ్యర్ డ్రాయింగ్, టైలరింగ్, ఎంబ్రాయిడింగ్ పరీక్షలు ఈ నెల 11 నుంచి 14వ తేదీ వరకు జరుగుతాయని డీఈవో ఎన్ఎస్ఎస్ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షలు ఉదయం 10 గంటల నుంచి 12.30 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి 4.30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని అన్నారు. జిల్లా కేంద్రంలోని సింగరేణి ఉన్నత పాఠశాల, చుంచుపల్లి హైస్కూల్, బాబుక్యాంప్ హైస్కూల్‌లో మొత్తం 442 మంది అభ్యర్థులు పాల్గొంటారని చెప్పారు. మరింత సమాచారం కోసం 9989027943 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

## నాగశిరోమణికి ఘన నివాళులు అర్పించిన పొంగులేటి

చంద్రుగొండ, ఫిబ్రవరి 9 - ప్రభాతవార్త:



మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి సన్నిహితుడు అయిన సారేపల్లి శేఖర్ సతీమణి నాగశిరోమణి గత కొన్ని నెలల నుంచి అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందారు. గురువారం నాడు ఆమె అంతిమయాత్రలో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొని మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. శేఖర్ కుటుంబానికి అన్ని వేళలా అండగా ఉంటామని తెలుపుతూ వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో కాసాని ఐలయ్య, జూలూరుపాడు సొసైటీ చైర్మన్ లేళ్ల వెంకటరెడ్డి, అంకిరెడ్డి కృష్ణారెడ్డి, బొజ్జ నాయక్‌లు ఉన్నారు.

## బద్దలు కొట్టెది ప్రగతిభవనం కాదు

# మానుకోటలో భరత్‌చందర్‌రెడ్డిగడిని కొట్టాలి

-పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి నోరు అదుపులో పెట్టుకో
-ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌పై ఆరోపణలు చెయడం విడ్డూరం
-మున్సిపల్ చైర్మన్,వైస్‌చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి,ఎండి ఫరీద్



మహబూబాబాద్‌రూరల్,ఫిబ్రవరి09,ప్రభాతవార్త: హథ్ సె హథ్ జోడో యాత్ర పెరుతో ఈ నెల 8న మహబూబాబాద్ జిల్లాకేంద్రానికి పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వచ్చిన సందర్భంగా జరిగిన సభలో రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు చెయడమే కాకుండా ముఖ్యమంత్రి అధికారిక నివాసమైన ప్రగతిభవన్‌ను బద్దలుకొడుతాం అంటూ అనడం సరైంది కాదని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ ఎండి ఫరీద్‌లు అన్నారు. రేవంత్‌రెడ్డి చెసిన అనుచిత వ్యాఖ్యలపట్ల బిఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో నెహ్రూసెంటర్‌లో నిరసన కార్యక్రమం చెపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ భూకబ్జాదారుడంటూ, వార్డు కౌన్సిలర్ రవిని చంపించారంటూ అతి నీచంగా స్థాయిని మరిచి దిగజారి మట్లాడడం ఎంటని ప్రశ్నించారు. అసలు బద్దలు కొట్టెది ప్రగతిభవనాన్ని కాదని జిల్లాకేంద్రంలో ఉన్న మీ పార్టీ అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డి గడిని బద్దలు కొట్టాలన్నారు. ప్రజలు గడిలోకి పోవాలంటే ఇష్టపడడంలేదని గుర్తుచెశారు. ఇప్పటికైనా నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడకుంటే ఈ ప్రాంతంలో తిరుగలేవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తెల్ల శ్రీనివాస్, సొసైటి చైర్మన్ నాయిని రంజిత్, జెడ్పీటీసీ ప్రియాంక, గద్దరవి, యాళ్ళ మురళీధర్‌రెడ్డి, కర్పురపు గోపి, కలీల్, ఎలేందర్,మున్సీర్, ఉపేంద్రమ్మ, వెంకన్న, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ ఉపాధ్యాయురాలికి కేంద్రమంత్రిచే సత్కారం

ఖిలావరంగల్,ఫిబ్రవరి09,(ప్రభాతవార్త): అజాద్ కా అమృత్ మహోత్సవంలో భాగంగా వరంగల్ నగర్‌లోని శివనగర్‌కు చెందిన ఉపాధ్యాయురాలు ధర్మపురి వాణికి కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రి మీనాక్షి లేకి చేతులమీదుగా డిల్లీలో సత్కారం జరిగింది. సన్మానగ్రహిత వాణి ములుగుజిల్లాలోని దేవారపు నగర్ టీఎస్ మోడల్‌స్కూల్ ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తుంది. ఆజాదికా అమృత్‌లో భాగంగా కేంద్ర మినిస్టరీ ఆఫ్ కల్చర్ మూడు కాంపిటేషన్స్ నిర్వహించారు. ఒకటి లోరి(లాలిపాట)కాంపిటేషన్, రెండు దేశభక్తి పాటలు రంగోలి కాంపిటేషన్ మూడు విభాగాల్లో కలసి సుమారు ఐదు లక్షల మంది ఎంట్రీస్ పంపించారు. అందులో 272మందిని విజేతలు కేంద్రసాంస్కృతికశాఖ ప్రకటించింది. వీరందరికి ఈ నెల 5న న్యూఢిల్లీలోని నెహ్రూపార్క్‌లో కేంద్ర సాంస్కృతికశాఖ మంత్రి మీనాక్షి చేతులమీదుగా నగదుతోపాటు అవార్డు అందుకున్నారు. తెలంగాణ రాష్ట్రం నుండి తృతీయ బహుమతిగా శివనగర్‌కు చెందిన ధర్మపురివాణి ఎంపిక కాగా ఆమెకు రూ.యాభైవేల నగదుతోపాటు మెమోంటో ప్రశంస పత్రాన్ని కేంద్రమంత్రి అందజేశారు. ఈ సందర్భంగా ధర్మపురి వాణిశ్యాంను పలువురు ఉపాధ్యాయులు, స్థానికులు అభినందించారు.



# కేసీఆర్ అహంకార పాలనకు చరమగీతం పాడాలి



దంతాలపల్లి,ఫిబ్రవరి09,ప్రభాతవార్త: రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు నిరంకుశ పాలన కొనసాగిస్తున్నారని ఇలాంటి ప్రభుత్వానికి ప్రజలు చరమగీతం పాడాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు వద్దిరాజు రాంచందర్‌రావు అన్నారు. గురువారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నేటి నుండి 25వ తేదీ వరకు బీజేపీ రాష్ట్రకమిటీ పిలుపులో భాగంగా స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లను ఏర్పాటు చెయడం జరుగుతుందని ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చెయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెదగాని సోమయ్య, చీకటి మహేష్ గౌడ్, గుగులోతు లక్ష్మణ్‌నాయక్, పూర్ణచందర్‌రెడ్డి, సందెళ్ల శ్రీనివాస్, రంగు రాములు, పల్లె కుమార్, దాసరి మురళి, మోసంగి మురళి, సింగారపు సతీష్ లు పాల్గొన్నారు. అనంతరం బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా సూర్యాపేట జిల్లా ఇంచార్జ్‌గా ధర్మారపు వెంకన్న ఎన్నిక కాగా అనంతరం ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించిన నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# హాథ్‌సెహాథ్ యాత్రకు తరలివెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు

డోర్నకల్,ఫిబ్రవరి09,ప్రభాతవార్త: రాష్ట్రంలో కేసీఆర్ పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని వారి సమస్యల పరిష్కారం, వారికి అండగా ఉండేందుకే రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి హాథ్‌సెహాథ్ యాత్రను ప్రారంభించారు. దానిలో భాగంగా గురువారం డోర్నకల్ నియోజకవర్గంలోని మరిపెడ మండలకేంద్రానికి యాత్ర వస్తున్న సందర్భంగా మండల కేంద్రం నుండి కాంగ్రెస్‌పార్టీ శ్రేణులు మాలోతు నెహ్రూనాయక్ ఆధ్వర్యంలో తరలివెళ్లారు. వెళ్లినవారిలో కాంగ్రెస్ నాయకులు తారాచంద్, హరికృష్ణ, ప్రవీణ్‌కుమార్, వీరస్వామి, ఖాదర్‌బాబా, కార్యకర్తలు ఉన్నారు.



# కండ్లులేని కబోది పిసిసి రేవంత్‌రెడ్డి

**-పాదయాత్రకు స్పందన కరువై అవాక్కులు,చవాక్కులు**
**-మచ్చలేని నాయకుడు మా ఎమ్మెల్యే శంకర్‌నాయక్**

నెల్లికుదురు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త



మహబాద్ జిల్లాలో కాంగ్రేస్ పార్టీ చేపట్టిన హాత్‌సేహాత్ జోడో యాత్రకు ప్రజల స్పందన కరువై ఏమిచేయలేని నిస్సాయ స్దితిలో మచ్చలేని నాయకుడు మా ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌పై టిపిసిసి నేత రేవంత్‌రెడ్డి అవాక్కులు, చవాక్కులు మాట్లాడుతున్నాడని, మానుకోటలో అభివృద్ధి కనపడుటలేదా..అందుకే రేవంత్‌రెడ్డి కండ్లులేని కబోదిలాంటి వాడని మండల వర్కింగ్ అధ్యక్షులు యాసం రమేష్, సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బీరవెల్లి యాద గిరిరెడ్డి, జడ్పిటీసీ మేఖ పోతుల శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిపి ఎర్రబెల్లి యాదవినవీన్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం మండల కేంద్రం లోని స్ధానిక బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లా డుతూ....మహబాద్ జిల్లాలో మహిళలకు సముచిత గౌరవాన్ని ఇస్తున్న నాయకుడు ఎమ్మెల్యే శంకర్‌నాయక్ మాత్రమే అన్నారు. కౌన్సిలర్లకు రక్షణ కల్గిస్తున్న పటిష్టమైన పోలీస్ వ్యవస్థ ఆహర్నిషలు కృషిచేస్తున్నారన్నారు. మా ఎమ్మెల్యేకు ప్రజాసేవ మాత్రమే తెలుసునని, కానీ గోడలకు తెల్లసున్నం వెసుకునే నీవు ఈకొద్ది సమయంలో వేలాధి కోట్లను అక్రమార్జన చేసుకుని, కొద్ది సంవత్సరాల్లోనే టిపిసిని కొనితెచ్చుకోవడమే కాకుండా, కొడంగల్‌లో ప్రజలు చీదరించుకుంటే మల్కాజిగిరికి వచ్చాకు, రేపు తెలంగాణ ప్రజలు ఛీకొడుతే నీగతి ఏమిటో గుర్తుకు తెచ్చుకో..!అని మానుకోట రాళ్ళ మహిమ నీకు తెలువదని, మీము తలుచుకుంటే మరోసారి మహబాద్ జిల్లాలో నీన్ను అడుగుపెట్టనీయమని హెచ్చరించారు. నాటి మహబాద్‌కు నేడు అభివృద్ధి చెందిన మహబాద్‌ను నీకు కనపడుటలేదా, అంటే నీవు కుండ్లుండి చూడలేని కబోదివి కావా అని చమత్కరించారు ! ఇక పోడు భూముల విషయానికి వస్తే అతిత్వరలో తెలంగాణ ముఖ్యమంత్రి, మానాయకుడు కేసిఆర్ పోడు భూముల సమస్యకు పరిష్కారం చూపించనున్నాడన్నారు. ఖబర్దార్ తీరు మార్చుకోవాలని, ప్రజల్లోకి వెళ్తె ప్రజలే నీలెక్క తెలుస్తారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి జెల్ల వెంకటేష్, ఎంపిటీసి ఫోరం, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు బత్తిని అనీల్‌గౌడ్, బీముడు స్ధానిక ఎంపిటీసి వెన్నాకుల వాణి శ్రీనివాస్, సర్పంచ్‌లు బిక్కునాయక్, చింతకుంట్ల యాకయ్య, నాయకులు రామ చంద్రు, హనుమ నాయక్, రమేష్, ఆదిరెడ్డి, బొల్లు మురళి, కందగట్ల వెంకటేష్, వరిపెల్లి ఉప్పలయ్య, ఎచ్ అశ్వీన్, ఎడ్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆక్రమనకు గురైన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవాలని వినతి : సిపిఎం

నెల్లికుదురు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

మండల కేంద్రంతోపాటు మండలంలో ఆక్రమనకు గురైన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి పెరుమాండ్ల తిలక్‌బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం స్ధానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ యెగీశ్వర్‌రావుకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గతంలో ఇది ప్రభుత్వ భూమి అని సూచిక బోర్డులను నాటించిందని, అట్టి బోర్డులను తొలగించి యదేచ్ఛగా ఖబ్జాలు చేసుకున్న వారిపై తక్షన చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో ప్రభుత్వం ప్రభుత్వ భూమిగా ఉన్న సర్వే నెంబర్ 317లో విలేకర్లకు ఇండ్ల స్దలాలు కేటాయించారని, అందులో విలేకర్లకు ఇచ్చిన భూమి ఏమైందని, ఇప్పుడు ఈ ప్రభుత్వ భూమిలో పట్టాపేరుతో ఎవ్వరు ఉన్నారని, ప్రభుత్వ భూములు ఎప్పటికి ప్రభుత్వ భూములుగానే ఉండా లని, ఖబ్జాలకు గురైతే అధి కారులు ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వ భూమి సర్వే నెం 34 హద్దులను తొలగించి అట్టి భూమిని చెరువు శిఖం భూమి సర్వే నెం 111గా చిత్రీకరించి భూఖబ్జాలకు పాల్పడి స్వాధీనం చేసుకుని ఆక్రమించకున్న వారి సంగతే మిటన్నారు ? సర్వే నెం 374లో ఇది ప్రభుత్వ భూమి, లావాణి పట్ట అని సూచిక బోర్డులు ఏర్పాటు చేసిన బోర్డులను తొలగించిన భూదళారులెవ్వరని, వారిపై ఎందుకు చర్యలు తీసుకోలేదన్నారు. గతంలో ప్రభుత్వ భూమిగ ఉన్న సమయంలో ఉన్న భూమిలో విలేకర్లకు కేటాంచిన భూమి, ఇప్పుడు ఇటీవల అధికారుల అండదండలతో పట్టాగా మార్పిడి చేయబడిన సర్వే నెం 317లో భూమిని ఆక్రమిత భూదళారులు విక్రయించుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారని వెంటనే అట్టి భూమిని రక్షించాల్సిన బాద్యత ప్రభుత్వాని ఉందన్నారు. ఇప్పటికైన ప్రభుత్వ రెవిన్యు అధికారులు స్పందించి ప్రభుత్వ భూముల పరిరక్షణనకు కంకణబద్దులు కావాలన్నారు. లేని యెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పేదప్రజల ఇండ్ల స్ధలాలకోసం పోరాటాలు ఉదృతం చేస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు ఇసంపెల్లి సైదులు, బొడ మంగ్యా, బొల్లం ఎల్లయ్య, వాల్య, రఘునాథ్, బిచ్యా, ఏర్పుల ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.



# 2బిఎచ్‌కె ఇండ్ల నిర్మాణాల పరిశీలన

నెల్లికుదురు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త



మండలంలోని బ్రాహ్మణకొత్తపెల్లిలో నిర్మాణం చేపడుతున్న డబుల బెడ్‌రూం ఇండ్ల నిర్మాణాలను ఐటిడిప ఏఈ ఎర్రయ్య గురువారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్ధానిక సర్పంచ్ చింతకుంట్ల యాకయ్య, బిఆర్ఎస్ గ్రామపార్టీశాఖ అధ్యక్షులు బొల్లు మురళి, నోముల వెంకన్న, బెజ్జం రవి, జెల్ల రవి, మహేష్, పరుశరాములు, ఐలయ్య, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ నిర్మాణం కోసం రూ.లక్ష విరాళం అందజేత

బీబీనగర్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

బీబీనగర్ మండలం పడమటి సోమారం గ్రామంలో గల శ్రీశ్రీశ్రీ లింగబసవేశ్వర స్వామి దేవాలయ పున నిర్మాణానికి బొడుప్పల్ కు చెందిన బొమ్మక్ శ్రావణ్‌కుమార్ తనవంతు సహాయంగా సమకూర్చిన రూ.1,00,116లను దేవాలయ కమిటీ చైర్మన్ వాకిటి బస్వారెడ్డి, సర్పంచు గణేష్ యాదవ్‌లకు గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్త గోరుగంటి ముత్యాలు, కో-ఆప్షన్ సభ్యులు వాకిటి జయందర్‌రెడ్డి, వార్డు సభ్యులు ఆకుల పద్మ బస్వయ్య తదితరులున్నారు.



# తొర్రూరు వార్త

## లక్ష్యసాధనకు కృషి చేయాలి : అర్డీఓ రమేష్

తొర్రూరు రూరల్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త




విద్యార్థులు సరైన గమ్యాన్ని చేరుకోవడానికి, నిర్దేశిత లక్ష్యంతో ప్రణాళికా యుతంగా లక్ష్యసాధనకు కృషి చేయాలని తొర్రూరు అర్డీఓ రమేష్ అన్నారు. గురువారం డివిజన్ కేంద్రంలోని ఛాంబర్ఆఫ్ కామర్స్ భవనంలో వెంకటేశ్వర ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థుల విడ్కోలు కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసి మాట్లాడుతూ...జీవితంలో మంచి లక్ష్యాన్ని ఎంచుకుని ముందుకు సాగితే గమ్యాన్ని చేరుకుంటారన్నారు. విద్యార్థులు చిన్నతనం నుండే దేశభక్తితోపాటు సామాజిక సేవకార్యక్రమాలను అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులు చేపట్టిన నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రన్సిపాల్ అశోక్, డైరెక్టర్లు సాగర్, శ్రీనివాస్, ట్రైబల్ జర్నలిస్టు అసోసియేషన్ జిల్లా ప్రధానకార్యదర్శి యాదగిరి నాయక్, అద్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## హమాలీల సమగ్రచట్టం అమలుకై చలో హైద్రబాద్

తొర్రూరు రూరల్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలో హమాలీ కార్మీకులకు వేతన సమగ్రచట్టంతోపాటు సంక్షేమబోర్డు ఏర్పాటు అమలుకై చలో హైద్రబాద్ కార్యక్రమానికి తరలివెళ్తున్నట్లు ఐఫ్‌టియు జిల్లా అధ్యక్షులు కొత్తపెల్లి రవి తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ...2008 అర్జునసేన్ నివేదిక ప్రకారం కార్మీకుల స్దితిగతులు పరిశీలించి 15నిబంధనలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 2014లో ఎర్పడ్డ తెలంగాణ రాష్టంలో కార్మీకుల సమస్యలు పట్టించుకోకుండా రాష్టప్రభుత్వం బంగారు తెలంగాణ అంటూ హమాలీలను మోసం చేస్తున్నారన్నారు. హమాలీలకు ప్రభుత్వం చేపట్టాల్సిన పలు అంశాలను గురించి చలో హైద్రబాద్ కార్యక్రమంలో ప్రస్తావించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు భూక్య బాలు, మంగళపల్లి సాయిలు, అనీల్, ఉపేందర్, కోంరయ్య, శ్రీను, నగేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు క్లాత్ బ్యాగులు అందజేత

తిరుమలగిరి ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

తిరుమలగిరి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు క్లాత్ బ్యాగులను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా లయన్ స్క్లబ్ అధ్యక్షుడు జలగం రామచంద్రంగౌడ్ మాట్లాడుతూ క్లాత్ బ్యాగుల వలన చాలా లాభాలు ఉన్నాయని, ప్లాస్టిక్ బ్యాగుల వలన ఎన్నో నష్టాలు ఉన్నాయన్నారు. ఈ కార ్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అయిత శ్రీనివాస్, కోశాధికారి సురేష్‌కుమార్, కృష్ణకుమార్, వెంక టేశ్వర్లు, కృష్ణమాచారి, పదా ్మరెడ్డి, లక్ష్మణ్, ఉపాధా ్యయులు తదితరులు పాల్గొన్నారు.

# టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిపై కేసు నమోదు చేయాలి

**మాజీ ఎంపీ సీతారాంనాయక్**

**ఏటూర్‌నాగారం, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త:**

టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ములుగు పాదయాత్ర సమయంలో ప్రగతి భవనాన్ని నక్సల్స్ పేల్చివేసినా అభ్యంతరం లేదనడం భాధాకరమని ఇటువంటి వ్యాఖ్యలను సుప్రీం కోర్టు సుమోటోగా తీసుకొని కేసు నమోదు చేయాలని మహబూ బాబాద్ మాజీ ఎంపీ సీతారామ్ నాయక్ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ టీఆర్ఎస్ నుంచి బీఆర్ఎస్‌కు మార్చడానికి తెలంగాణ ప్రజలకు చేసిన సేవలను దేశ ప్రజలకు కూడా అందించడానికే తప్ప మరో ఉద్దేశం లేదన్నారు. సీఎం కేసీఆర్ తెలంగాణ ప్రజలకు ఎనలేని సేవలు చేస్తూ వారి మన్ననలు పొందుతున్నారని అన్నారు. కాంగ్రెస్ వైఫల్యం వల్లే మన దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చిందన్నారు. ములుగు ఎమ్మెల్యే సీతక్క ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టారో చూయించాలన్నారు. ప్రగతి భవన్ కేసీఆర్, కేటీఆర్‌లది కాదని అది తెలంగాణ ప్రజల ఆస్తి అని వారికి హక్కు ఉందన్నారు. ఆంధ్ర, తెలంగాన విభజన చట్టంలోనే యూనివర్సిటీనీ ఇస్తామని చెప్పారని, ఆ క్రమంలో ములుగులో గిరిజన యూనివర్సిటీ ఇవ్వడంలో బీజేపీ విఫలమైందని, స్థలం చూపించినప్పటికీ ఇంకా పనులు మొదలపెట్టలేదన్నారు. రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని డీజీపీకి ఫిర్యాదు చేశామన్నారు. బీఆర్ఎస్ పార్టీతో దేశం సుభిక్షంగా ఉండటానికే నేషనల్ పార్టీగా అవతరించిందన్నారు. తెలంగాణలో పథకాలు మంచి పనులను దేశ వ్యాప్తంగా విస్తరింపజేసేందుకు బీఆర్ఎస్ బయలుదేరిందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు పళ్ల బుచ్చయ్య, ముడతలపెల్లి మోహన్, మండల పార్టీ అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్, జిల్లా కోఆప్షన్ సభ్యులు వలియాబీ సలీం, ఎంపీపీ అంతంటి విజయ నాగరాజు, సీనియర్ నాయకులు నూతి కృష్ణమూర్తి, తుమ్మ మల్లారెడ్డి, సప్పిడి రాంనర్సయ్య, కూనూరు మహేష్‌గౌడ్, ఈసం రాంమ్మూర్తి, సయ్యద్ సర్దార్‌పాషా, దన్నపునేని కిరణ్, కమ్మరి చంద్రబాబు, అల్లి శ్రీనివాస్, మాదరి రామయ్య, గండేపెల్లి నర్సయ్య, వావిలాల రాంబాబు, గార ఆనంద్, జాడి భోజారావు, తాళ్లపెల్లి మోహన్, కందగట్ల శ్రీనివాస్, పాలకుర్తి విజయ్, మందపల్లి చంద్రం, వావిలాల ముత్తయ్య, అట్టిక నాగేశ్వరరావు, దేవుపల్లి సమ్మయ్య, ఎండి ఆరీఫ్, సాయిని శ్రీను, కాళ్ల రామకృష్ణ, నారా ప్రశాంత్, గ్రామ కమిటీ అధ్యక్షులు మాదరి రాంబాబు, బోడ శంకర్, అట్కూరి రాంబాబు, కొండగొర్ల తిరుపతి, సోదరి రమేష్, భట్టు రమేష్, అనుము మరేష్, కుర్మ శ్రీనివాస్, పొలం సత్యం, దడిగల లక్ష్మణ్, మహిళా అధ్యక్షురాలు ఈసం స్వరూప, దొడ్డ వాణి, సయ్య ద్ సఫియా, కొండాయి చిన్ని, పాయ రాకేష్, అల్లం చంటి తదితరులు ఉన్నారు.



# విద్యుత్ కోతలు ఎత్తివేయాలి

**టేకులపల్లి, ప్రభాతవార్త:**

విద్యుత్ కోతలు ఎత్తి వేయాలని సీపీఐఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గురువారం సబ్ స్టేషన్ ముందు గురువారం ధర్నా నిర్వహించారు. ఆనంతరం వినతిపత్రం అందజేశారు. ధర్నాను ఉద్దేశించి జిల్లా నాయకులు డి.ప్రసాద్, మండల కార్యదర్శి ధర్మపూరి వీరబ్రహ్మాచారిలు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 24 గంటలు కరెంటు ఇస్తున్నమని ప్రచారం చేసుకుంటూ 24 ంగల కరెంటు కటింగ్ ఇస్తున్నారని, ఎద్దేవ చేశారు. విద్యుత్ కోతల వలన రైతాంగం ఇతర కుటీర పరిశ్రమలు తీవ్ర ఇబ్బందలను ఎదుర్కోంటున్నారని అన్నారు. గ్రామీణ ప్రాంతంలో రైతాంగం వరి, మొక్కజోన్న, మిర్చి త ఓటలకు నీరును కట్టుకోవాలంటే కరెంటు ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో అర్థం కాని పరిస్థితిలో ఉన్నదని అన్నారు. రైతాంగం తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్న నేపథ్యంతో ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం24 గంటల కరెంటును సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రజలకు అదనంగా విధించిన ఎసిడి బిల్లులను ఉపసంహరించుకుంటున్నట్లు విద్యుత్‌శాఖ అధికారులు ప్రకటించారని దాన్ని తక్షణమై అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ఏసిడి పేరుతో వసూలు చేసిన డబ్బులను తిరిగి చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా మండల నాయకులు జర్పులా సుందర్, భూక్య పంతులు, భూక్య లాల్య, బానోవత్ లింగ, ఈసం రామస్వామి తదితరులు పాల్గొన్నారు.



# ట్రాక్టర్ ఢీ కొని యువకుడు మృతి

**టేకులపల్లి, ప్రభాతవార్త:**

టేకులపల్లి మండలంలోని టేకులపల్లి తడికలపూడి రహదారిలో ట్రాక్టర్ ఎదురుగా వస్తున్న దిచక్రవాహనం ఢీ కొని యువకుడు మృతిచెందిన సంఘటన గురువారం ఆర్ధరాత్రి జరిగింది. టేకులపల్లి ఎస్సై భూక్య శ్రీనివాస్ కథనం ప్రకారం అనిశెట్టి పల్లి వాగునుండి ఇసుక రవాణ చేస్తున్న చంద్రుతండా పంచాయతీ ధర్మతండాకు చెదిన ట్రాక్టర్ తడికలపూడి వైపు వెళ్తుంగా సింగరేణి మండలంలోని పోలంపల్లి మోకాళ్ల రామయ్యగుంపుకు చెందిన అరెం వేణు (18) తడికలపూడి గ్రామంలోని పెదనాన్న ఇంటికి వెళ్లి టేకులపల్లి వైపు వస్తుండగా రాళ్లవాగు సమీపంలో ఇసుక ట్రాక్టర్ అతివేగంగా వచ్చి ఎదురుగా వస్తున్న ద్విచక్రవాహనంను ఢీ కొట్టడంతో ద్విచక్రవాహనంపై ఉన్న అరెం వేణు అక్కడిక్కడే మృతి చెందాడు. సంఘటన పై కేసు నమోదు చేసుకొని ట్రాక్టర్ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



## గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

# ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం కృషి



**కేసముద్రం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త**

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంకోసం పిఆర్‌టియు టిఎస్ ఎల్లవేళల కృషి చేస్తున్నదని ఆ సంఘం మండల అధ్యక్షుడు బీరం జనార ్ధన్‌రెడ్డి అన్నారు. పిఆర్‌టియుటిఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ ప్రాంగణంలో సంఘం జెండాను ఆవిష్కరించారు. ఉపాధ్యాయుల హక్కుల కోసం ఆది నుండి పోరాటాలు చేసి సాధించిన ఘనత పిఆర్‌టియుకే ఉందని అన్నారు. ఈ సందర్భంగా కేసముద్రం విలేజి హైస్కూల్ హెచ్‌ఎం కొత్త జగన్మోహన్‌రెడ్డిని సంఘ భాధ్యులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోపాల శ్రీధర్, నరేందర్, ఉమేశ్వర్, శంకర్, ఉపేందర్, శ్రీనివాస్, రవీందర్, రాజు, సురేష్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి



**గూడూరు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త**

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అంగన్‌వాడీ టీచర్ల సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని గూడూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు అంగన్‌వాడీ టీచర్ల యూనియన్ నాయకులు కోరారు. తమ డిమాండ్ల సాధన కోసం ఈనెల 14న తలపెట్టిన ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి అంగన్‌వాడీ టీచర్లు పెద్దెత్తున తరలివచ్చి విజయంతం చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఛలో హైదరాబాద్‌కు తరలి వెళ్లడానికి అనుమతిని కోరుతూ గురువారం ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లు సిడిపిఓ నిలోఫర్‌అజ్మీకి వినతిపత్రం అందజేసారు. అంగన్‌వాడీ టీచర్లకు సహకరించాలని విజ్ఞప్తి చేసారు.

# పోడు భూములకు పట్టాలిచ్చేందుకు సర్వం సిద్ధం

**కారేపల్లి, ప్రభాతవార్త, పిబ్రవరి 9**

పోడు సాగుదారులకు సంబంధించి ప్రభుత్వం పట్టాలిచే ంచుకు సిద్దంగా ఉందని సింగరేణి మండల ఎంపిపి మాలోతు శకుంతల అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లో పోడుభూముల ఎస్‌డిఎల్‌సి డిఎల్‌సి సమావేశంలో కలెక్టర్, ఐటిడిఎ పివో, డిఎఫ్‌ఓల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించినట్లు ఎంపిపి తెలిపారు. సింగరేణి మండలానికి సంబంధించి పోడుభూముల ఫైల్స్‌లను స్వీకరించటం జరిగిందన్నారు. ప్రతి పోడుసాగుదారుడికి పట్టాలు ఇవ్వనున్నట్లు చెప్పారు. జిల్లా కలెక్టర్, వైరా ఎంఎల్ఏ రాములునాయక్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లుచెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి పాండ్యానాయక్ పాల్గొన్నారు.

# తెలంగాణ కెసిఆర్ అబ్బ జాగీర్ కాదు

### తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ అధినేత సోనియాగాంధీ
### ధలితులను వంచన చేసి కెసిఆర్ రాజ్యం ఏలుతున్నాడు
### బిఆర్ఎస్‌గా మార్చి తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీశాడు
### మాజీ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ మురళీధర్ రావు

**వరంగల్ ప్రభాతవార్త, ఫిబ్రవరి 09:**
తెలంగాణ రాష్ట్రాన్ని కల్వకుంట్ల కుటుంబం లక్షలకోట్లు దోచుకుని బంగారు తెలంగాణ చేస్తామని అప్పుల తెలంగాణగా మార్చాదని మాజీ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ మురళీధర్ రావు అన్నారు. కాంగ్రెస్ రథసారధి రాహుల్ గాంధీ చేసిన భారత్ జోడో యాత్ర ముగింపు అనంతరం తెలంగాణలో టిపిసిసి అధ్యక్షుడు ప్రారంభించిన హత్ సే భాత్ జోడో యాత్రను భాగంగా వరంగల్ తూర్పులో గురువారం మాజీ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ మురళీధర్ రావు, కొండా సుశ్మిత పటేల్ (చిట్టక్క) ఆద్వర్యంలో 24 డివిజన్ల 23రోజులు పాదయాత్ర ప్రారంభించారు, ఈ సంధర్భంగా వరంగల్ తూర్పులోని 12,13డివిన్ల పరిదిలోని దేశాయిపేట రెండవ బోడ్రాయి దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంబించిన పాదయాత్రలో సుమారు రెండువేల స్థానిక ప్రజలు పాల్గొన్నారు. అనంతరం రెండు డివిజన్లల్లో నాయకులను కార్యకర్తలను కలుపుకుని పాదయాత్ర లో పాల్గొని తర్వాత ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు.

**కెసిఆర్ కుటుంబం అనర్హులు:**
కాంగ్రెస్ నాయకులు తెలంగాణలో తిరిగే హక్కు లేదన్న కెసిఆర్ కుటుంబానికి తెలంగాణలో తిరిగే నైతిక హక్కు లేదని అన్నారు. తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ అధినాయకురాలు సోనియా గాంధీ అని మాట తప్పి ధళిత ముఖ్యమంత్రిని చేస్తానని వంచన చేసి రాజ్యాధికారం చేస్తున్న కెసిఆర్ కుటుంబానికి తిరిగే హక్కును కోల్పోయాడని అన్నారు. తెలంగాణను కల్వకుంట్ల కుటుంబం మూకుమ్మడిగా దోచుకుని అప్పులకుప్పల తెలంగాణగా మార్చారని బంగారు తెలంగాణ విషయం దేవుడు ఎరుగు రాష్ట్రాన్ని తాకట్టు పెట్టేకాడికి తీసుకు వచ్చాడని అన్నారు. టిఆర్ఎస్‌ను బిఆర్ఎస్‌గా మార్చి తెలంగాణ ఉధ్యమం ఆనవాలు లేకుండా చేయడం కెసిఆర్ కుట్రలో బాగమేనని ప్రత్యేక రాష్ట్రంకోసం 12వందల అమర వీరుల త్యాగాలను అవమాన పరిచాడని ఎందరో మేధావులు కవులు కళాకారులు నాలుగున్నర కోట్ల ప్రజల ఆత్మ గౌరవాన్ని మంట కలిపాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**తూర్పులో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం:**
వరంగల్ తూర్పు నియోజక వర్గం ప్రజలు మమ్మల్ని గత ఎన్నికల్లో అత్యదిక మెజారిటీతో గెలిపించారని కోందరు రాజకీయ స్వార్థంకు మోసపోయి వరంగల్ తూర్పును వదిలి పర్కాలకు వెల్లామని జరిగిన తప్పును తూర్పు నియోజక వర్గ ప్రజలు మనఫ్పూర్తిగా క్షమిస్తారని ఆశిస్తున్నామని అన్నారు. ఇప్పటికి తూర్పు ప్రజలు మాపై భిమానం చూపిస్తున్నారని వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటూ వస్తున్నామని ఎప్పటిలాగానే కొండా దంపతులు ప్రజలకు అందుబాటులోనే ఉంటారని తెలిపారు. ఈ నాలుగు సంవత్సరాల కాలంలో తూర్పులో అధికార పార్టీ నాయకుల భూకబ్జాలు పెరిగి పోయాయని సామాన్యుల వంద గజాల స్థలాన్ని కూడా వదలకుండా కబ్జాలకు పాల్పడుతున్నారని అన్నారు. హత్‌సే హాత్ జోడో పాదయాత్రలో 23రోజులు మీ గడప గడపకు వస్తున్నామని ఇదే రాన్ను ఎన్నికల ప్రచారంగా భావించి తమ గుండెల్లో పెట్లుకుని గెలిపిస్తారని అధికార పార్టీ ఎన్ని కుట్రలూ కుయ్యుత్తులు పన్నినా భయ పడేది లేదని ప్రత్యక్షంగా అయినా పర్కోక్షంగా నైనా సిధంగా ఉన్నామని సవాలు విసిరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు నల్గొండ రమేశ్, మీసాల ప్రకాశ్, చిప్ప వెంకటేశ్వర్లు, సిద్దం రాజు, మంతెన సునీత, కోడెం శివప్రసాద్, మడిపెల్లి కృష్ణ, నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





## కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షాన పోరాడుతుంది

### అధికారంలోకి వస్తే అర్హులందరికి పింఛన్లు
### హాత్‌సేహాత్ జోడో యాత్రలో టిపిసిసి రేవంత్‌రెడ్డి

**నర్సింహులపేట, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త**
టిపిసిసి రేవంత్‌రెడ్డి చేపట్టిన హాత్‌సేహాత్ జోడో యాత్ర కార్యక్రమంలో బాగంగా గురువారం మండలంలోని పెద్దనాగారం గ్రామానికి చేరుకుంది. ఈ సందర్భంగా అక్కడికి చేరుకున్న విఆర్ఎ సంఘం బాద్యులు శేఖర్ ఆధ్వర్యంలో తమ సమస్యలను వివరిస్తూ,అదే విదంగా మరొపక్క మోడల్‌స్కూల్‌లో భాష పండితులు, ఉపాద్యాయులకు పదోన్నతులు కల్పించి, రెగ్యులర్ చేయాలని, విద్యుత్ ఉపకేంద్రాల్లో పని చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరుతూ వేర్వేరుగా ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళాలని వినతిపత్రాన్ని రేవంత్‌రెడ్డికి అందించారు. పాదయాత్ర సాగిస్తూ గోపతండ గ్రామపంచాయతీ ఆర్లగడ్డ తండ రోడ్డుపక్కన ఉన్నటువంటి మిర్చి కల్లం వద్ద రైతులు బానోతు పీర్యా,లక్ష్మిలతో మిర్చిపంటపై పెట్టె పెట్టుబడి,రాబడి వంటి అంశాలపై క్షుణంగా చర్చించారు.ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతులను అన్ని విదాలుగా ఆదుకుంటామని భరోసా కల్పించారు. కేసిఅర్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రతి ఒక్కరు గ్రహించి, వచ్చే ఎన్నికల్లో బుద్దిచెప్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు భరత్‌చందర్‌రెడ్డి, రాష్టనాయకులు వేం నరేందర్‌రెడ్డి,మాజీ కేంద్రమంత్రి బలరాం నాయక్, మాజీ ఎంపి సిరిసిల్ల రాజయ్య, మల్లురవి, డోర్నకల్ నియోజకవర్గ ఇంచార్జులు రామచందర్‌నాయక్, నెహ్రూనాయక్, జిల్లా మహిళా అధ్యక్షురాలు మాలతిరెడ్డి, సర్పంచ్ బొబ్బ సామిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రమేష్, రామకృష్ణ, ఖాన్, సతీష్‌గౌడ్, అశోక్‌రెడ్డి,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సీఎంఆర్ లక్ష్యం పూర్తి చేయాలి




### జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
కస్టమ్ మల్లింగ్ రైస్(సీఎంఆర్) యాసంగి 2021-22, సీఎంఆర్ ఖరీఫ్ 2022-23 బియ్యం సేకరణ కొరకు జిల్లాలోని అందరు రైస్‌మిల్లర్లతో గురువారం కలెక్టర్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌తో కలిసి జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 2021-22 యాసంగి సీజన్లఓ రావాల్సిన 27.37శాతం బియ్యం ఫిబ్రవరి నెలలో లక్ష్యం పూరినత చేయాలన్నారు. 2022-23సంవత్సరానికి సంబంధించిన ఖరీఫ్ బియ్యం వెంటనే లక్ష్యం దిశగా పెట్టాల్సిందిగా రైస్‌మిల్లరు ఉండాలని ఆయన ఆదేశించారు. సమీక్ష సమావేశంలో డీసీఎస్‌వో ఎం.రోజరాణి,డీఎం సంధ్యారాణి,ఎఫ్‌సీఐడీ ఎం రైస్‌మిల్లర్లు వెంకటనారాయణగౌడ్, బెల్ది వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బడ్జెట్ పూర్తిస్థాయిలో విజయవంతం



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
తెలంగాణ రాష్ట్ర ఆర్థికశాఖ, వైద్య ఆరోగ్యశాఖమంత్రి టి.హరీష్‌రావు 2023-24సంవత్సరానికి గాను రాష్ట్ర ఆర్థిక బడ్జెట్ శాసనసభలో విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా బీఆర్ఎస్ పార్టీకి చెందిన మరుపల్లి శ్రీనివాస్ గౌడ్ మంత్రి హరీష్‌రావుకు జనగామ నియోజకవర్గంలోని కొమురవెల్లి దేవస్థానం ప్రసాదంతో పాటు యాదాద్రి ఆలయ ప్రసాదాలను అందచేశారు. ఈసందర్భంగా రాష్ట్ర బడ్జెట్ తెలంగాణలోని అన్ని సామాజిక వర్గాలకు అనుకూలంగా, బడుగు బలహీనవర్గాలకు అండగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు.

## అంగన్‌వాడీ భవనాన్ని ప్రారంభించిన కలెక్టర్

**కేసముద్రం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త**
ఇనుగుర్తి మండల కేంద్రంలో పూర్వ విద్యార్థుల సహకారంతో పునరుద్దరించిన అంగన్‌వాడీ కేంద్ర భవనాన్ని జిల్లా కలెక్టర్ శశాంక గురువారం ప్రారంభించారు. చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన సభలో కలెక్టర్ మాట్లాడుతూ గ్రామానికి చెందిన పలువురి సహాయ సహకారాలతో ఇనుగుర్తి అభివృద్దిలో ముందుకు దూసుకువెళుతున్నదన్నారు. క్రీడల పట్ల ఈ ప్రాంతం అసక్తి చూపుతున్నందున భవిశ్యత్తులో విద్యతో పాటు క్రీడల్లో మరింత రాణించే



విధంగా కృషి చేయాలని కోరారు. మన ఊరు-మన బడి కార్యక్రమం కింద ఇనుగుర్తి మండల కేంద్రానికి రూ.70 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. గతంలో ఈ పాఠశాలలో చదువు కొని ఉత్తమ ఫలితాలు సాధించిన భూక్య అనిల్, చిన్నల స్రవంతిలను కలెక్టర్ అభినందించి బహుమతులు అందజేసారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యుఓ నర్మద, సిడిపిఓ డెబోరా, తహసిల్దార్ అబిద్‌అలీ, ఎంపిడిఓ రవీందర్, వద్దిరాజు దేవేందర్, పింగళి రజిత, సర్పంచ్ దార్ల రాంమూర్తి, ఎంపిటిసి రజనికుమార్, కిషన్, శ్రీనివాసరెడ్డి, సాంబయ్య పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను నిర్ధిష్ట గడువులోగా పూర్తి చేయాలి

### కలెక్టర్ సిక్తాపట్నాయక్

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**
జీడబ్ల్యూఎంసి కమీషనర్ ప్రావీణ్యతో కలిసి మున్సిపల్ కూడా ఇరిగేషన్ స్మార్ట్ సిటీ శాఖల ద్వారా కొనసాగుతున్న అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించారు. అభివృద్ధి పనులలో వేగం పెంచి నిర్ధిష్ట గడువులోగా పూర్తి చేయాలని హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆమె జిడబ్ల్యూఎంసీ కమీషనర్ ప్రావీణ్యతో కలిసి మున్సిపల్ కూడా, ఇరిగేషన్ స్మార్ట్‌సిటీ శాఖల ద్వారా నగరంలో హనుమకొండ జిల్లా పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కొనసాగుతున్న అభివృద్ధి పనుల వివరాలు, పెండింగ్‌లో ఉన్న పనులు ఇంకనూ టెండర్ ప్రక్రియ పూర్తిచేయాల్సిన పనుల గురించి సంబంధిత శాఖల అధికారులతో ఆరా తీశారు. ప్రగతినగర్‌లో కొనసాగుతున్న 15 ఎంఎల్డీ సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ పనులను పరిశీలించారు. బంధం చెరువుబండుపై చేపట్టబోయే 570 మీటర్ల అభివృద్ధి ప్రాంతాన్ని పరిశీలించి త్వరితగతిన టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పనులను ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. సమ్మయ్యనగర్‌లో నిర్మిస్తున్న వైకుంతధామాన్ని కలెక్టర్ పరిశీలించి పనులు మొత్తం పూర్తయినందున ప్రారంభానికి సిద్దం చేయాలన్నారు. సర్క్యూట్ గెస్ట్‌హౌజ్ సమీపంలో 4 కోట్ల రూపాయల వ్యవయంతో కొనసాగుతున్న ఇంటిగ్రేటెడ్ వేజ్ నాన్ వెజ్ మార్కెట్ పనులను పరిశృలించారు. అనంతరం కూడా ఆధ్వర్యంలో 73 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న కళాజోజి కళాక్షేత్ర పనుల పోరగతిని కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బల్దియా ఎస్ఇలు ప్రవీణ్‌చంద్ర, కృష్ణారావు స్మార్ట్ సిటీ ఆనంద్, ఓలేటి కూడా ప్రాజెక్టు ఆఫీసర్ అజీత్ రెడ్డి, ఈఈలు భీంరావు, రాజయ్య శ్రీనివాస్‌రావు, రోడ్లు భవనాల శాఖ నీటిపారుదల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.